తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50







625L వరకు బూట్ స్పేస్



20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్



ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్



హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com

for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st October 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOM: ANDHRA PRADESH: VIJAYAWADA:** RENAULT Vijayawada Mob: +91 8860638606.



గురువారం సామర్లకోటలో ఇళ్ల గృహప్రవేశాలను ప్రారంభిస్తున్న సిఎం జగన్

# ఇళ్లు కాదు.. ఊళ్లు

>> సిఎం జగన్ పేర్కొన్నారు. మనందరి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు లేని 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 14.33 లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని సగర్వంగా చెప్పారు. లక్షల విలువైన ఆస్తిని అక్క చెల్లెమ్మల చేతిలో పెడుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

**మన ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమలవుతున్నాయి..**

నవరత్నాల్లోని ఏ పథకం తీసుకున్నాకూడా డిబిటి, నాన్‌డిబిటి తీసుకున్నా కూడా ఇదే బాధ్యతతో అడుగులు వేశామని, రాష్ట్ర వ్యాప్తంగా 25 పథకాలు పైగా మీ బిడ్డ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదవాడి మీద ఉన్న ప్రేమతో వారి జీవితాలను మార్చాలని తపనతో ఈ 52 నెలల పాలనలో అడుగులు వేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఏనాడు పేదలపై ప్రేమ, బాధ్యత చూపలేదని, మనం అధికారంలోకి వచ్చే నాటికి అక్షరాల కోటి మందికి పైగా సొంతిళ్లులేని నిరుపేదలు కనిపించారని, ఇప్పుడు అదే ప్రభుత్వం, అదే రాష్ట్రం కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడని, ఈ రోజు 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం జగన్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల తేడాను గమనించాలని కోరారు. రుషులు, మనులు, దేవతలు మంచి కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కుట్రలు చేస్తారని విన్నాం. నిజంగా ఇలాగే మనందరి ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తుంటే ఇదే పెద్దమనిషి చంద్రబాబు ఏకంగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదని కోర్టుల దాకా వెళ్లి కేసులు వేసి ఆపాలనే ప్రయత్నాలు ఎన్నో చేశారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడానికి మీ బిడ్డ తపన, తాపత్రయంతో అడుగులు వేస్తుంటే ఎన్నో అవరోధాలు కల్గించారు. మీ బిడ్డ ప్రభుత్వం రాగానే కోవిడ్ వచ్చింది. రెండేళ్ల పాటు రాష్ట్రానికి రావాల్సిన వనరులు తగ్గిపోయాయి. కోవిడ్ నియంత్రణకు ఖర్చులు పెరిగాయి. కానీ ఎక్కడా కూడా కారణాలు చెప్పలేదు. మీ బిడ్డ ఏదో ఒకటి చేసి మీ ముఖాల్లో చిరునవ్వులు చూడాలని అడుగులు వేశాడు. అని సిఎం జగన్ చెప్పారు. ప్రతీ అక్క చెల్లెమ్మ ముఖంలో చిరునవ్వు చూడాలని తపన, తాపత్రయంతో కనివినీ ఎరుగని విధంగా 77వేల ఎకరాలు సేకరించి 30.70 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం తెలిపారు. వాస్తవానికి ఆ 31 లక్షల ఇళ్ల పట్టాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి ఒక్కో ఇంటి స్థలం విలువ రూ.2లక్షల నుంచి 12 లక్షల వరకు విలువ ఉందని, 31 లక్షల ఇళ్లు విలువ కేవలం రూ.2లక్షలు అనుకున్నా అక్షరాల రూ.75వేల కోట్లు ఉంటుందని సిఎం చెప్పారు. అక్కచెల్లెమ్మలకు ఇళ్లు కట్టించే బృహత్తర కార్యక్రమంలో 22 లక్షల ఇళ్లు ఈ రోజు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతీ పేదవాడికి రూ.2.70 లక్షల వ్యయం అవుతుందని, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తున్నామని, మరో 30వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చామని, ప్రతీ ఒక్కరికి మంచి జరిగిస్తూ ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని దీని విలువ రూ.15వేలు, సిమెంట్, స్టీల్, మెటల్, తదితర నిర్మాణ సామాగ్రి ధర తగ్గించి ఇస్తున్నామని, దీని విలువ మరో రూ.40వేలు ఉంటుందని, ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కాలనీల మధ్య డ్రైనేజీ, నీటి సరఫరా, కరెంటు సరఫరాకు మరో రూ.32వేలకోట్లు ఈప్రభుత్వం ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఇన్నివేల కోట్లు ఖర్చుచేస్తూ పేదల సొంతింటి కలను నేరవేర్చుతున్నామని, ఇన్నీ జరగాలంటే కేవలం ముఖ్యమంత్రే మారాడని, ఆనాడు ముఖ్యమంత్రికి ఈ ముఖ్యమంత్రికి తేడాను గమనించాలని కోరారు. మీ బిడ్డకు మనసుందని, మీ పై ప్రేమ, బాధ్యత ఉన్నాయని తెలిపారు.

**చంద్రబాబు, కొడుకు, బామమరిది, ఎల్లో మీడియాకు రాష్ట్రంలో ఇల్లు ఎక్కడ ఉంది**

చంద్రబాబుకు వేల కోట్ల సంపద ఉందని కానీ, తాను ఎమ్మెల్యేగా ఉన్న కుప్పంలోకూడా పేదలకు ఒక్క సెంట్ స్థలం కూడా ఇవ్వలేకపోయాడని విమర్శించారు. అదే కుప్పంలో నేడు 20వేల ఇళ్ల పట్టాలు, 8వేల ఇళ్ల నిర్మాణాలు జరిగాయని అది కూడా మీ బిడ్డ ప్రభుత్వంలోనే అని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని, 35 ఏళ్లుగా కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నాడని అయినా కూడా అక్కడ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపించాలంటే, ప్రతీ గడప మంచి జరిగింది ఎప్పుడూ అంటే మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని అన్నారు. గత ఐదేళ్లలో మీరే చూసి ఉంటారు. మీ బిడ్డ ప్రభుత్వం 52 నెలలుగా ఉంది. చంద్రబాబు అనే వ్యక్తి కంటిన్యూస్‌గా ఒక నెల అయినా రాష్ట్రంలోకనిపించాడా? కేవలం ఇప్పుడు రాజమండ్రిలో కనిపిస్తున్నాడు. ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించలేదు. రాష్ట్ర ప్రజలంతా కూడా ఆలోచన చేయమని అడుగుతున్నాను. అందరిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఆయనకు గాని, ఆయనను సమర్థించే వారికి మన రాష్ట్రంపై ప్రేమ ఉందా అని అడుగుతున్నా వీరెవ్వరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. ఆయన పార్ట్‌నర్ దత్తపుత్రుడు రాష్ట్రంలో ఉండడు. ఆయన కొడుకు, ఆయన బావమరిది ఉండడు. ఆయన గజదొంగల ముఠాలో పార్ట్‌నర్లు ఈనాడు రామోజీ, రాధాకృష్ణ, టీవి5 నాయుడు మన రాష్ట్రంలో ఉండరు. వీరికి మన రాష్ట్ర ప్రజలు ఎందుకు కావాలంటే ఏపిని దోచుకోవడానికి, దోచుకున్నది హైదరబాద్‌లో పంచుకునేందుకు మన రాష్ట్రం కావాలి. ఇది వీరికి మన రాష్ట్రంపై ఉన్న ప్రేమ, ఇవన్నీ నిజాలు అవునా కాదా అని ఆలోచన చేయండి అని సీఎం తెలిపారు.

**సొంత పార్టీని, సొంత వర్గాన్ని, అభిమానులను హోల్‌సేల్‌గా అమ్ముటానికి వ్యాపారి పవన్ పర్యటనలు**

దత్తపుత్రుడి ఇళ్లు హైదరాబాద్‌లోనే శాశ్వతంగా ఉన్నాయని, కానీ ఆయన ఇంట్లో వ్యవస్థపై కానీ పవన్‌కు గౌరవం లేదని ఇలాంటి వ్యక్తి నాయకుడిగా ఎలా నమ్ముతారని సిఎం విమర్శించారు. ఈ ప్యాకేజీ స్టార్ పోటీ చేసి ఓడిపోయిన భీమవరం, గాజువాకతో కూడా సంబంధం లేదని కేవలం ఈ నియోజకవర్గాలను పనిముట్లుగా చూసి యూజ్ అండ్‌త్రోగానే భావిస్తారని ఆరోపించారు. అంతేకాకుండా తన అభిమానుల ఓట్లు హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటారని దుయ్యబట్టారు. సొంతపార్టీని, సొంతవర్గాన్ని వేరేవారికి అమ్ముకునే వ్యాపారి పవన్ అని ఆరోపించారు. మన రాష్ట్రమైనా, మన ప్రజలైనా, మన కాపులైనా ఇలాంటి వ్యక్తికి ఏమీ ప్రేమ ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలని సిఎం కోరారు. వీరందరిది కూడా ఒక్కటే మనస్తత్వమని, వీరికి అధికారం కావాల్సింది, వీరు దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకోవడానికేనని, ఇదీ మన రాష్ట్రంపై వీరికి ఉన్న ప్రేమ అని ప్రజలు ఆలోచించాలని తెలిపారు. మన రాష్ట్ర ంపై ప్రేమ లేని వారు.. మన రాష్ట్ర ప్రజలపై ప్రేమ లేని వారు, మన రాష్ట్రంలో కనిపించని వారు అనుక్షణం మన రాష్ట్రం గురించి మాట్లాడుతుంటారని, కోపంతో ఊగిపోతుంటారని, అధికారం చంద్రబాబుకు పోయే సరికి వీరందరికీ ప్యూజులు పోతాయని సీఎం విమర్శించారు. రాజకీయాలు అంటే అర్థం చనిపోయిన తర్వాత కూడా బతకాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేయటమని దీన్నే రాజకీయం అంటారని విలువలు విశ్వసనీయత అంటారని సీఎం చెప్పారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/10/23

| DAY - SINGAM SERIES Dr No:208 | DAY - KUIL SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 257496 | 1st Prize Rs.100000/- 557930 |
| 2nd Prize Rs.7000/- 65015 | 2nd Prize Rs.7000/- 93403 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07231 08957 16595 20625 23275 | 10665 11615 22133 24290 26110 |
| 43038 54091 86625 91339 95538 | 34270 42422 48876 66587 94203 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0467 0484 2095 3053 3411 6362 7204 | 0864 1840 4743 5089 5180 6521 8637 |
| 8039 8373 8854 | 9415 9591 9790 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1247 1281 1786 3334 3450 5905 7986 | 0503 0954 1467 1866 4629 6187 6392 |
| 8193 8524 8727 | 6834 7455 8173 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0329 1724 3041 4660 6153 7190 8809 | 0293 1060 2862 5123 6507 8085 9138 |
| 0447 1785 3259 4711 6525 7248 8870 | 0373 1238 2917 5125 6592 8209 9176 |
| 0452 1877 3277 4722 6643 7405 9089 | 0384 1246 2923 5460 6783 8329 9255 |
| 0458 1923 3407 4841 6682 7544 9446 | 0525 1309 2956 5613 6810 8377 9294 |
| 0622 1990 3485 5342 6708 7944 9557 | 0601 1331 3030 5679 6867 8408 9381 |
| 0761 2007 3495 5345 6725 7978 9602 | 0651 1778 3294 5742 6959 8627 9449 |
| 0879 2064 3508 5484 6759 7996 9607 | 0671 1794 3373 5944 7049 8632 9462 |
| 0914 2420 3812 5568 6942 8106 9716 | 0736 1815 3700 5973 7116 8686 9579 |
| 1136 2427 3870 5589 6960 8311 9802 | 0751 1826 3781 6032 7194 8758 9597 |
| 1243 2495 3936 5645 6999 8343 9844 | 0793 1869 3797 6142 7442 8838 9994 |
| 1338 2583 4012 5651 7085 8525 | 0834 1913 3901 6292 7510 8929 |
| 1343 2807 4037 5673 7137 8542 | 0839 1957 4391 6303 7607 8936 |
| 1462 2865 4254 5717 7176 8698 | 0858 1964 4494 6349 7722 8947 |
| 1494 2934 4349 5810 7180 8733 | 0904 2457 4753 6364 7742 8971 |
| 1519 2938 4578 6118 7185 8764 | 0946 2553 5052 6393 7917 9106 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:12/10/23

| DAY - ROSA SERIES Dr No:208 | DAY - DEAR SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.100000/- 974248 | 1st Prize Rs.100000/- 663614 |
| 2nd Prize Rs.7000/- 71810 | 2nd Prize Rs.7000/- 20785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11351 40209 43425 44557 56891 | 10589 35961 36052 42448 44071 |
| 70775 85979 91546 93765 95594 | 70571 72752 77240 81890 86345 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0612 0903 1013 1389 2235 2646 2684 | 0023 0337 1189 3383 3960 4199 4962 |
| 5204 5328 9181 | 5235 6102 8928 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0093 1918 3669 4386 5740 6444 6843 | 2410 5676 6000 6294 6396 7646 7657 |
| 8327 8769 9671 | 8031 8597 8656 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0190 1492 3537 4774 5936 7384 8717 | 0040 1126 2700 4528 5559 7192 8873 |
| 0242 1531 3650 4802 6003 7409 8781 | 0093 1182 2713 4622 5681 7546 8927 |
| 0507 1765 3700 4872 6161 7692 8819 | 0199 1204 2736 4647 5886 7625 9049 |
| 0555 2227 3735 4881 6445 7708 8861 | 0365 1208 2830 4662 5980 7794 9060 |
| 0564 2416 3815 4968 6482 7808 9115 | 0536 1306 2997 4806 6077 7981 9120 |
| 0643 2563 4071 5005 6520 7868 9583 | 0542 1381 3120 4808 6095 8162 9352 |
| 0713 2811 4093 5007 6560 7871 9702 | 0547 1465 3177 4918 6112 8279 9453 |
| 0724 2820 4201 5093 6657 7926 9745 | 0608 1521 3190 4943 6251 8369 9639 |
| 0776 2839 4254 5131 6682 7961 9849 | 0680 1601 3300 5028 6410 8430 9768 |
| 0960 2880 4369 5184 6797 8143 9889 | 0683 2007 3343 5041 6447 8443 9904 |
| 1053 2887 4378 5314 6833 8198 | 0713 2034 3832 5056 6522 8579 |
| 1056 2945 4424 5338 6837 8288 | 0754 2048 4067 5117 6598 8632 |
| 1058 3120 4613 5583 7116 8588 | 0919 2370 4081 5149 6851 8736 |
| 1097 3343 4623 5652 7290 8638 | 1007 2406 4138 5299 6921 8753 |
| 1168 3443 4668 5837 7317 8677 | 1041 2557 4515 5307 7073 8772 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/10/23

| DAY - THANGAM SERIES Dr No:208 | DAY - VAIRAM SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.100000/- 426100 | 1st Prize Rs.50000/- 795327 |
| 2nd Prize Rs.7000/- 71373 | 2nd Prize Rs.7000/- 95333 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12712 26620 47617 49219 72245 | 00022 04416 08413 22640 27251 |
| 73611 88360 91693 91952 92033 | 52031 52890 61554 74195 94758 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0285 2662 3251 5432 6561 6622 7048 | 0505 0932 1210 1616 1656 2608 4994 |
| 7248 7679 9862 | 5627 8777 9288 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0020 0092 0840 2021 2359 3308 6518 | 3387 3433 4746 4948 5617 5859 8164 |
| 8437 8646 9520 | 9075 9403 9734 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0242 1971 3219 4033 6171 7753 9036 | 0028 1601 2943 5138 6173 7764 9280 |
| 0422 2015 3565 4162 6391 7988 9067 | 0307 1664 3205 5198 6308 7765 9332 |
| 0590 2019 3583 4219 6503 8209 9111 | 0329 1704 3366 5274 6365 7769 9333 |
| 0633 2223 3660 4281 6596 8308 9282 | 0438 2125 3375 5277 6381 7806 9349 |
| 0764 2272 3670 4348 6657 8363 9297 | 0521 2232 3471 5302 6479 7851 9461 |
| 0857 2355 3678 4397 6683 8463 9314 | 0523 2392 3583 5486 6576 8064 9508 |
| 1084 2477 3681 4726 6734 8506 9342 | 0528 2571 3584 5543 6642 8281 9545 |
| 1347 2488 3724 5025 6892 8511 9522 | 0597 2572 3653 5769 6693 8658 9989 |
| 1364 2536 3725 5045 6918 8610 9619 | 0698 2574 3797 5855 6866 8782 9991 |
| 1383 2598 3742 5114 7256 8660 9910 | 0799 2634 4093 5866 6875 8852 9997 |
| 1421 2623 3764 5125 7261 8726 | 0853 2704 4270 5890 7029 8871 |
| 1584 2937 3793 5465 7438 8748 | 1200 2752 4605 5902 7552 9047 |
| 1623 3055 3833 5661 7477 8763 | 1280 2823 4691 5918 7693 9111 |
| 1682 3100 3906 5712 7683 8908 | 1316 2897 4863 5967 7702 9140 |
| 1769 3143 3954 5730 7713 8970 | 1436 2915 5132 6170 7713 9279 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:208 | DAY - MANI SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 914111 | 1st Prize Rs.50000/- 173932 |
| 2nd Prize Rs.7000/- 08154 | 2nd Prize Rs.7000/- 87090 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09394 23539 33124 59238 60496 | 07831 12172 30740 42472 55005 |
| 67125 69118 69369 71410 99134 | 57546 62644 66788 71671 83078 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0320 1780 2710 2857 3184 4523 6452 | 0452 2331 4086 4596 5147 6255 6273 |
| 6831 6872 9097 | 6426 9016 9834 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0114 2059 3084 4511 5547 6833 7078 | 0353 1118 1650 2227 2371 4677 5287 |
| 7519 7966 9019 | 5677 8234 8792 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1188 2358 4632 5770 6951 8990 | 0009 2028 3979 4839 6003 7309 8706 |
| 0097 1190 2454 4724 5783 7160 9017 | 0229 2107 3998 4870 6066 7491 8921 |
| 0102 1226 2662 4747 5814 7247 9092 | 0298 2266 4062 4881 6153 7541 8941 |
| 0259 1240 2690 4812 5918 7257 9415 | 0303 2305 4110 4907 6274 7593 8949 |
| 0280 1247 2705 4845 5933 7469 9526 | 0361 2361 4114 4912 6316 7791 9312 |
| 0451 1485 2841 4926 5941 7556 9648 | 0504 2589 4220 4981 6374 7796 9393 |
| 0529 1539 3017 4946 6060 7595 9669 | 0627 2659 4235 5050 6479 7860 9419 |
| 0655 1758 3180 5071 6113 7712 9782 | 0648 2795 4353 5233 6642 7921 9512 |
| 0670 1841 3814 5077 6200 7839 9837 | 0992 2853 4398 5373 6872 7923 9775 |
| 0753 1869 3877 5554 6356 7893 9968 | 1114 3250 4459 5447 6912 8093 9982 |
| 0794 1899 3894 5575 6512 8195 | 1249 3264 4627 5463 6979 8213 |
| 0840 2005 3963 5639 6632 8428 | 1365 3428 4649 5571 6991 8272 |
| 0905 2014 4351 5642 6660 8742 | 1399 3614 4676 5764 7044 8559 |
| 0939 2071 4534 5655 6667 8946 | 1621 3798 4722 5960 7064 8605 |
| 1164 2337 4574 5759 6825 8976 | 1890 3890 4774 5978 7066 8613 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/10/23

| DAY - KUMARAN SERIES Dr No:208 | DAY - VISHNU SERIES Dr No:208 |
|---|---|
| 1st Prize Rs.50000/- 133923 | 1st Prize Rs.50000/- 862517 |
| 2nd Prize Rs.7000/- 23744 | 2nd Prize Rs.7000/- 54216 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 32786 38709 40682 48169 48606 | 00804 08300 26544 27648 38789 |
| 58895 61676 82484 83926 84194 | 43249 46646 57287 67880 71810 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1331 1954 2614 3286 3427 5854 6479 | 0731 1478 2021 2356 3815 5119 6697 |
| 7783 8881 9340 | 6926 9107 9356 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0011 0782 2683 3373 3524 3694 3701 | 1071 3653 3804 4727 6102 6819 7153 |
| 4938 7303 7503 | 7193 7435 9511 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0210 1431 2768 4054 5575 7585 9449 | 0135 1679 3535 5219 6985 7706 9104 |
| 0238 1608 2833 4206 5615 7760 9625 | 0206 1770 3613 5245 7043 7787 9141 |
| 0398 1714 2873 4301 5803 7862 9675 | 0295 2035 3631 5415 7148 7804 9436 |
| 0592 1800 3031 4479 5990 7895 9691 | 0372 2206 3658 5463 7282 7943 9550 |
| 0615 1835 3109 4512 6144 7901 9735 | 0636 2277 3794 5468 7300 8087 9588 |
| 1017 1888 3160 4538 6414 8015 9782 | 0703 2473 3803 5744 7340 8137 9641 |
| 1044 1926 3260 4598 6489 8111 9801 | 0791 2493 3877 5914 7399 8519 9734 |
| 1068 2039 3323 5024 6492 8285 9866 | 0885 2497 4202 5930 7413 8635 9739 |
| 1121 2089 3447 5043 6495 8377 9913 | 0907 2685 4353 5943 7451 8694 9775 |
| 1127 2139 3466 5231 6503 8633 9990 | 0989 2688 4439 6246 7547 8715 9938 |
| 1342 2174 3578 5237 6635 8641 | 1176 2731 4485 6363 7603 8915 |
| 1345 2241 3679 5254 6864 8863 | 1471 2774 4662 6753 7606 8925 |
| 1358 2263 3747 5421 6899 9120 | 1591 3078 4701 6807 7612 8952 |
| 1397 2363 3773 5477 7069 9212 | 1667 3092 4863 6835 7621 9033 |
| 1430 2409 3975 5547 7224 9424 | 1668 3106 5072 6950 7659 9042 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/10/23

| SWARNALAXMI SERIES Dr No:208 | DAY - LION SERIES Dr No:67 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241125 | 1st Prize Rs.50000/- 449310 |
| 2nd Prize Rs.7000/- 85511 | 2nd Prize Rs.7000/- 62409 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17727 28287 28581 39255 41529 | 16519 27646 38287 49807 51730 |
| 52221 52352 52794 63322 74433 | 62801 73405 73860 84528 95153 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0014 1661 2990 4133 4205 4272 5254 | 1722 1904 3045 4510 5028 5205 8417 |
| 6780 7585 8847 | 8550 9275 9999 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 4794 4921 5647 6467 7682 7915 | 1342 1389 3661 4598 5174 5176 5354 |
| 7972 8126 9661 | 7143 7191 7309 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0159 2070 3130 4580 5806 6988 8559 | 0345 2080 2982 4012 5736 7756 8707 |
| 0339 2143 3396 4635 5850 7087 8694 | 0358 2096 3079 4072 5801 7823 9013 |
| 0560 2179 3450 4666 5856 7432 8708 | 0470 2099 3085 4285 5848 7944 9133 |
| 0577 2199 3675 4785 6201 7577 8758 | 0537 2217 3087 4344 5911 8036 9179 |
| 0578 2240 3678 4802 6215 7805 9005 | 0999 2283 3118 4502 5913 8052 9466 |
| 0856 2258 3738 4822 6258 7942 9288 | 1174 2290 3338 4512 6295 8141 9482 |
| 0924 2325 3809 5046 6323 7960 9514 | 1400 2296 3356 4570 6360 8235 9522 |
| 1017 2418 4002 5064 6441 7992 9539 | 1476 2414 3443 4970 6431 8281 9586 |
| 1250 2532 4099 5109 6594 8062 9730 | 1545 2456 3451 5131 6625 8336 9708 |
| 1399 2542 4110 5388 6704 8142 9994 | 1628 2496 3732 5135 6721 8381 9922 |
| 1437 2717 4122 5412 6776 8163 | 1691 2503 3821 5191 7193 8387 |
| 1530 2750 4168 5462 6781 8290 | 1791 2815 3851 5193 7359 8445 |
| 1920 2856 4179 5482 6820 8418 | 1800 2824 3937 5283 7364 8464 |
| 2044 2944 4186 5512 6899 8500 | 1806 2839 3960 5500 7377 8561 |
| 2059 3034 4338 5524 6907 8520 | 1993 2875 3962 5697 7464 8692 |

## ఎసిబి కోర్టు అనుమతి

>> సిఐడి వాదన.మొత్తం రూ.రెండు వేల కోట్ల ప్రాజెక్ట్ కింద మొదటి దశలో రూ.333 కోట్ల విలువైన పనులు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గంలో ఐటి శాఖను నిర్వహిస్తున్న నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడైన వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కుఉ చెందిన టెరాస్టార్ కంపెనీకి టెండర్లు అనుమతించినట్లు ఆరోపణ.వీటిని సీఐడీ న్యాయవాది ఎసిబి కోర్టులో వివరించారు.స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఈ నెల 19వరకు ఆయన జ్యూడిషియల్ రిమాండ్ కొనసాగింపు ఉంది.ఈ పరిణామాల నడుమ పిటి వారెంటుపై ఆయనను వచ్చే సోమవారం వ్యక్తిగతంగా చంద్రబాబును హాజరు పర్చాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నెల13న చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు జరుగనున్నాయి.సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి తాము వ్యవహరిస్తామని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే చంద్రబాబు తరపు న్యాయవాదాలు కాల్‌డేటాపై దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది.ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్,సిఐడి న్యాయవాది వివేకానంద మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.ఈ క్రమంలో దమ్మాలపాటి శ్రీనివాస్‌కు మద్దతుగా అడ్వోకేట్ ఆన్ రికార్డుల్లో లేని ఇద్దరు న్యాయవాదుల వ్యవహారసరళిపట్ల న్యాయమూర్తి అభ్యంతరం తెలిపారు.వారిని బయటకు పంపించాలంటూ తీవ్ర అసహనంతో బెంచ్ దిగివెళ్లిపోయారు.

## నేడు హైకోర్టు తీర్పు

>> లపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదుచేసారు.ఇందులో చంద్రబాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. హత్యాయత్నంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసారు. చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు.ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది వాదిస్తూ చంద్రబాబుపై అధికారపార్టీ నేతలే దాడి జేసి, వాళ్లే కేసు పెట్టారని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో ఇప్పటికే చాలా మందికి ముందస్తు బెయిల్ కుదామంజూరు చేసారన్నారు.అందువల్ల చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. చంద్రబాబు అంగుళ్ళలో ఉద్రేకపూరిత ప్రసంగం చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు వెల్లడించనున్నది.



గురువారం మాతా వైష్ణోదేవి ఆలయాన్ని రాష్ట్రపతి ముర్ము సందర్శించిన దృశ్యం

# 'స్కిల్ స్కాం'లో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు12:**స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గురువారం స్కిల్‌స్కామ్‌లో చంద్రబాబు బెయిల్ వ్యవహారంలో విచారణ చేపట్టిన హైకోర్టుఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని హైకోర్టుట ఆదేశించింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది. గత నెల 9 అరెస్టయిన ఆయనను విజయవాడ ఎసిబి కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపింది.ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టులో నిన్న బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఎపి హైకోర్టును చంద్రబాబు హైకోర్టును కోరారు.తాను ఈ కేసులో సిఐడికి అన్ని విధాలుగా సహకరిస్తాని స్పష్టం చేసారు.

ఈ కేసులో తాము నేరం చేయలేద నడానికి పలు ఆధారాలు ఎసిబి కోర్టుకు బెయిల్ కోరుతూ చూపించామన్నారు, తమ వాదనలు విన్పించుకోకుండా బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసిందన్నారు. తాను ప్రజా జీవితంలో ఉన్నానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని అన్నారు. దర్యాప్తుకు సహకరిస్తానని తెలిపారు. చంద్రబాబు అభ్యర్ధనలను ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో సీఐడీని కౌంటర్ కోరామని,ఈ నెల17న బెయిల్‌పై తమ నిర్ణయం ప్రకటిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

## ఓ మైలురాయి

>> గత సెప్టెంబర్‌లోనే అంగీకరించిందని అమర్నాథ్ చెప్పారు. మొదటి విడతగా వెయ్యి మంది ఉద్యోగులతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం ప్రకటించడం విశాఖ ఐటీ రంగానికి శుభ పరిణామమం ఆయన అన్నారు. విశాఖ నగరాన్ని బీచ్ ఐటి డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకుందని పలు కంపెనీలు విశాఖలో అడుగుపెట్టాయని ఆయన చెప్పారు. అయితే ప్రముఖ ఐటీ కంపెనీ విశాఖపట్నం వస్తే మిగిలిన పెద్ద పెద్ద ఐటీ సంస్థలు విశాఖపట్నం వైపు దృష్టి కేంద్రీకరిస్తాయని, అప్పుడే విశాఖ ఐటి రంగంలో ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖకు తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ 3000 మందికి ఉద్యోగాలు ఇచ్చే దిశగా పయనించాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున కావాల్సిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీలలో విశాఖకు చెందిన నాలుగు నుంచి ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారిని విశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఇన్ఫోసిస్ యాజమాన్యం భావిస్తోందని అమర్నాథ్ తెలిపారు.

## కైలాస శిఖరం వద్ద ప్రధాని

**డెహ్రాడూన్, అక్టోబరు 12:** సరిహద్దు రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన బిజిబిజీగా సాగుతోంది. గురువారం ఉదయం పిథోరగఢ్‌కు చేరుకున్న ఆయన ఆది కైలాస పర్వత శిఖరాన్ని దర్శించారు. అక్కడి మహాశివుడి ఆలయంతోపాటు పార్వతీకుండ్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా మోడీ పలు ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా పార్వతీకుండ్ ఒడ్డున ఉన్న శివపార్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శంఖాన్ని పూరించారు. తలపాగా, రంగాతో కూడిన సంప్రదాయ గిరిజన వస్త్రధారణతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆది కైలాస పర్వత శిఖరానికి అభిముఖంగాకూర్చొని కొద్దిసేపు ధ్యానంచేశారు. ఈ క్రమంలో మోడీకి స్థానిక పూజారులు వీరేంద్ర కుటియాల్, గోపాల్ సింగ్‌లు తోడుగా ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి సరిహద్దుల్లోని గుంజీ గ్రామాన్ని మోడీ సందర్శించారు. స్థానికులతో పాటు భద్రతా సిబ్బందితో కూడా ఆయన ముచ్చటించారు. స్థానిక వస్తుప్రదర్శనను తిలకించారు. సమీపంలోని జగేశ్వర్ ధామ్‌లోని శివాలయ సందర్శనకు వెళ్లారు.

## ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

>> గురువారం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్‌నుంచి తిరిగి తీసుకురావాలని భావిస్తున్నారు. ఫస్ట్ బ్యాచ్‌లో స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయ పౌరులకు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈమెయిల్ చేసింది. ఇజ్రాయెల్, పాలస్తీనాలోని యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయ పౌరులకు సమాచారం, సాయం అందించడానికి ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది.

**గాజాకు ఇజ్రాయెల్ భారీ హెచ్చరిక.. అప్పటివరకూ నీళ్లుచ విద్యుత్ రావు**

హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్) అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? ఆ దేశంపై దాడులు చేసి తన గోతి తానే తవ్వుకుందా? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, ఆ ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. మెరుపుదాడులు చేసి ఇజ్రాయెల్‌కి షాక్ ఇవ్వాలని అనుకున్న హమాస్ ఇప్పుడు తన పూర్తిగా ఇరకాటంలో పడిపోయింది. ఇజ్రాయెల్‌ని రెచ్చగొట్టి తన చావును తానే కొనితెచ్చుకుంది. ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండానే తమపై దాడి చేయడంతో తీవ్రంగా మండిపడిన ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టాలన్న దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్ వైమానిక దళాలు హమాస్ రహస్య స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. భవనాలు, యూనివర్సిటీలు, మసీదులు.. ఇలా హమాస్ ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే, ఆ ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. దీంతో. గాజా మొత్తం చెత్త దిబ్బలాలా మారిపోయింది. యుద్ధానికి ముందు వరకూ అందమైన నగరంగా విరాజిల్లిన గాజా.. ఇప్పుడు శవాల దిబ్బ, చెప్పకుప్పగా మారింది.ఎట్టి పరిస్థితుల్లోనూ హమాస్‌ని విడిచిపెట్టకూడదన్న ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఈ తరహా దాడులకు దిగింది. దీనికి తోడు గాజాపై ఎన్నోఆంక్షలు విధించింది. విద్యుత్, ఆహారం, ఇంధన సరఫరాలను నిషేధించింది. ఇప్పుడు తాజాగా గాజాకు ఇజ్రాయెల్ మరో బిగ్ వార్నింగ్ ఇచ్చింది. కిడ్నాప్ చేసిన తమ ఇజ్రాయెల్ పౌరుల్ని విడిచిపెట్టేంత వరకూ గాజాలోకి ప్రాథమిక వనరులు లేదా మానవతా సహాయాన్ని తమ దేశం అనుమతించబోదని ఇజ్రాయెలీ ఇంధన మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ గురువారం తేల్చి చెప్పారు. "గాజాకు మానవతా సహాయం అందించడమా? ఛాన్సే లేదు. ఇజ్రాయెల్ నుంచి అపహరించిన ఇజ్రాయెలీ పౌరుల్ని తిరిగి స్వదేశానికి పంపేవరకు గాజాలో విద్యుత్ ఉండదు. నీళ్లు కూడా అందించబడవు. ఇంధన ట్రక్కు కూడా గాజాలోకి ప్రవేశించదు" అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. హమాస్ తమతో యుద్ధానికి దిగి చాలా పెద్ద తప్పు చేసిందన్న ఆయన .. ఈ గ్రూపునకు ఇదే ఆఖరి యుద్ధం కాబోతుందని కూడా హెచ్చరించారు. కాగా.. గాజా ఇప్పటికే అంధకారంలో ఉంది. బుధవారం గాజాలో ఏకైక విద్యుత్ కేంద్రం పనిచేయడం ఆగిపోవడంతో.. అక్కడి ప్రజలందరూ విలవిల్లాడుతున్నారు. యుద్ధ వాతావరణం నేపథ్యంలో తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడి నుంచి తమ మీదకు రాకెట్ వచ్చిపడుతోందనినని భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్ ఎన్నో ఆంక్షలు విధించినా, బాంబులు వర్షం కురిపిస్తున్నా హమాస్ వెనక్కు తగ్గడంలేదు. ఆ సంస్థ సైతం ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి చేస్తూనే ఉంది. దీంతో.. ఈ యుద్ధంలో రెండువైపులా మూడువేల మందికి పైగా ప్రజలు మృతి చెందారు.

## హామీలు 99 శాతం పూర్తి

>> ఆర్థిక పరిస్థితి ఎలావున్నా ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పక్కా గృహాలను నిర్మించారన్నారు. ప్రజల యొక్క ఆరోగ్యం విద్య ఆహారం విషయంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సభలో లబ్ధిదారులు ఆకుల దుర్గ, క్రొవ్విడి వెంకటలక్ష్మి, అవిడి జయ కుమారి మాట్లాడుతూ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేసారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల తన మామగారు మరణించారని అద్దె ఇంటివారితో సమస్యలేకుండా తన స్వగృహంలో ఆయన కర్మకాండలను జరిపించామని సొంత ఇల్లు యొక్క అవసరం సంతృప్తి అప్పుడు తెలిసిందన్నారు. కొంతమంది ప్రభుత్వం ఇచ్చే నగదును తీసుకుంటూ తిరిగి ప్రభుత్వాన్నే విమర్శించడం ఎందోబాధగావుందని జయకుమారి వాపోయారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 28 వేల వరకు గృహనిర్మాణాలు పూర్తిచేసామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చతుర్ధశి రా.9.51, ఉత్తర మ.2.10,
వ.రా.11.21-1.06,
దు.ఉ.8.21-9.08
2) మ.12.17-1.04
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వారఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కారం.

**మిథునం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వస్తు లాభం.

**సింహం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కన్య:** పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు:** విలువైన వస్తు కొనుగోలు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం

**మీనం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50

బాట్లా హౌస్ కేసు..
ఉగ్రవాది మరణశిక్ష తగ్గింపు 5లో

బీహార్ రైలు ప్రమాదం:
రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా


గురువారం ఉత్తరాఖండ్‌లోని కైలాస శిఖరంవద్ద ధ్యానముద్రలో ప్రధాని మోడీ 2లో

## కైలాస శిఖరం వద్ద ప్రధాని

ఉత్తరాఖండ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ

# పేదలకోసం ఇళ్లు కాదు.. ఊళ్లు

### 31 లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలిచ్చాం

17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటు

7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ అందరూ పక్కరాష్ట్రంవారే

'దత్తపుత్రుడి' శాశ్వత చిరునామా హైదరాబాదే.. అతడి ఇల్లాలు మాత్రం మారుతుంటుంది

సామర్లకోట బహిరంగ సభలో సిఎం జగన్


గురువారం సామర్లకోటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన జనసందోహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్మించిన 7.43 లక్షల గృహ ప్రవేశాల్లో భాగంగా కాకినాడ జిల్లా సామర్లకోట జగనన్న కాలనీలో ఇళ్ల గృహ ప్రవేశాలను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు కంటిన్యూగా నెల రోజుల పాటు మన రాష్ట్రంలో ఉన్నారా.. చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు, బాలకృష్ణ ఎవరూ మన రాష్ట్రంలో ఉండరు. చంద్రబాబు సొంతిల్లు పక్క రాష్ట్రంలో ఉంది. దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్. దత్తపుత్రుడి ఇల్లాలు మాత్రం మూడు నాలుగేళ్లకు మారుతుందని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ స్టార్‌కు భీమవరంతో, గాజువాకతో సంబంధం లేదు. ఎల్లోబ్యాచ్‌కు ప్రజల మీద ప్రేమలేదు. వీళ్లకి కావాల్సింది కేవలం అధికారం. వీళ్లు కేవలం ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం, హైదరాబాద్‌లో దోచుకున్నది పంచుకుంటారు. వీళ్లంతా మనతో చేసేది కేవలం వ్యాపారమే. తన అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటాడు ప్యాకేజీ స్టార్. సొంత పార్టీని, సొంత వర్గాన్ని అమ్ముకునే వ్యాపారి పవన్ అని సిఎం జగన్ బహిరంగ సభలో విమర్శించారు.


గురువారం సామర్లకోటలో ఏర్పాటు చేసిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ ప్రసంగించారు. మీ బిడ్డ కడుతున్నవి ఇళ్లు కాదని, ఊళ్లని ≫2

## హామీలు 99 శాతం పూర్తి

**- మంత్రి కారుమూరి**

**తణుకు (నరసాపురం) అక్టోబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చించిందని ప్రధానంగా గత ప్రభుత్వంలో ఒకఇల్లుగానీ ఒక సెంటుస్తలం గానీ ఇవ్వని పరిస్థితిలో ఈ నాలుగేళ్లలోనూ ఐదు లక్షల ళ్లను పూర్తిచేసిన ఘనత పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దువ్వగ్రామంలో జగనన్న లేఅవుట్‌లలో గృహోత్సవాలను ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్ ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక అవసరాలను గుర్తించి రాష్ట్ర ≫2

## చంద్రబాబుపై పిటి వారంట్‌కు
# ఎసిబి కోర్టు అనుమతి



### 16న ఆయనను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుపరచాలని ఆదేశం

### చంద్రబాబు న్యాయవాదులు ఇద్దరి తీరుపట్ల న్యాయమూర్తి అసహనం

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడ ఎసిబి కోర్టు ఊహించని రీతిలో షాకిచ్చింది. ఆయనపై ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌ను విజయవాడ ఎసిబి కోర్టు అనుమతించింది. విచారణ నిమిత్తం ఆయనను నేరుగా కోర్టు హాజరు పర్చాలని ఆదేశించింది. వచ్చే సోమవారం అంటే ఈ నెల16న ఉదయం 10.30గంటలనుంచి సాయంత్రం 5గంటలలోపు చంద్రబాబు తమ ఎదుట హాజరు పర్చాలని న్యాయమూర్తి సిఐడికి స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంట్‌పై ఎసిబి కోర్టులో గురువారం సిఐడి న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలను విన్పించారు. టిడిపి ప్రభుత్వ హయంలో కేంద్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుల్లో మాజీ సిఎం చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నదీ ≫2

### చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా 2లో

## అంగళ్లు కేసులో నేడు హైకోర్టు తీర్పు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** అంగుళ్లు అల్లర్లు కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. "సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి" ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది, తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగు నీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగుళ్ల మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టిడిపి, వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి. ఇవి తీవ్ర ఘర్షణలకు దారితీసాయి. ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్తలతో పాటు, పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పరస్పర ఫిర్యాదులను అనుసరించి కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుతో సహా టిడిపికిచెందిన 179 మంది నేత ≫2

## లోకేష్ ముందస్తు బెయిలు పిటిషన్
# డిస్పోజ్
### స్కిల్ స్కాం కేసు




**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ రాష్ట్ర హైకోర్టు డిస్పోజ్ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా లోకేష్‌పై అభియోగాలను విచారిస్తున్నామని బెయిల్‌పై వాదనల సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. ఆయనను ఈ కేసులో నిందితునిగా సిఐడి చూపలేదని సిఐడి న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. విచారణలో లోకేష్ నిందితునిగాచేర్చితే 14-ఏ సీఆర్పీ నిబంధనలను అనుసరిస్తామని వివరించారు. నిందితునిగా పేర్కొని కేసులో ముందస్తు బెయిల్ ఏమిటనీ హైకోర్టు లోకేష్ న్యాయవాదిని ప్రశ్నించింది. సిఐడి దాఖలుచేసిన రిమాండ్‌రిపోర్టులో చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు స్కిల్‌స్కామ్‌లో ఉన్నట్లు తెలిపిందని కోర్టుకు వివరించారు, లోకేష్ చంద్రబాబుకు కుమారుడైనందున ఆయనను అరెస్టుచేసే అవకాశం ఉందని భావించామన్నారు. ఆయనను సిఐడి అరెస్టు చేసి, ఇబ్బంది పెట్టే అవకాశమున్నందున ఈ బెయిల్ పిటిషన్ దాఖలు చేసామని లోకేష్ న్యాయవాదులు తెలిపారు. దీంతో లోకేష్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్పోజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. స్కిల్ కేసులో లోకేశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఈ నెల 4న హైకోర్టులో ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసారు. ఈ విచారణను ఈ రోజుకు వాయిదావేసింది. అప్పటివరకు ఆయనను అరెస్టుచేయవద్దని హైకోర్టు కోరింది. స్కిల్ స్కామ్‌లో లోకేష్‌ను నిందితుని చేర్చలేదని సిఐడి హైకోర్టు తెలపడంతో ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్పోజ్ చేసింది.


ఇన్ఫోసిస్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి అమర్నాథ్

## ఐటిలో ఇన్ఫోసిస్
# ఓ మైలురాయి

● 16న ప్రారంభం ● ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు12, ప్రభాతవార్త ప్రతినిధి :** ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ ఐటి రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు మైలురాయి కానున్నదని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం.2లో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి అమర్నాత్ గురువారం పరిశీలించారు. ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రాంగణాన్ని ముందుగా ఆయన పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సందర్శించవలసిన విభాగాలను ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముచ్చటించే అవకాశం ఉన్నందున ఇందుకు తగిన ఏర్పాట్ల చేయాలని ఇన్ఫోసిస్ అధికారులను మంత్రి కోరారు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని దానికి ధీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని చెప్పారు.

ప్రముఖ ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆయన భావించి ఈ దిశగా చర్యలు తీసుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈనేపథ్యంలోని ఇన్ఫోసిస్‌సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ≫2

## ఇజ్రాయెల్‌పై హమాస్
# ముప్పేట దాడి

### దీటుగా తిప్పికొడుతున్న ఇజ్రాయెల్

### ప్రవాసభారతీయులను వెనక్కి రప్పించేందుకు 'ఆపరేషన్ అజయ్'

### శవాల దిబ్బగా మారిన గాజా


ఇజ్రాయెల్ దాడిలో గాజాలోని పలుప్రాంతాలు ధ్వంసమైన దృశ్యం

**టెల్‌అవీవ్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడితో భగ్గుమన్న పశ్చిమాసియాలో ఉద్రిక్తత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే గాజాను అష్టదిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్.. వైమానికదాడులతో ఆ నగరంపై విరుచుకుపడుతోంది. ఇటు హమాస్ కూడా ఇజ్రాయెల్ సైన్యంపై రాకెట్లతో ఎదురుదాడికి దిగుతోంది. హమాస్‌కు మద్దతుగా లెబనాన్, సిరియా చేతులు కలపడంతో ఇజ్రాయెల్ మూడు వైపుల నుంచి దాడులను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార పోరులో ఇరువైపులా 2,200 మంది మృత్యువాత పడ్డారు. ఇజ్రాయెల్‌లో 1,200, గాజాలో 1,055 మంది ఈ యుద్ధంలో బలయ్యారు.

**20 మందికిపైగా అమెరికన్ల మృతి**

ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన పౌరులతోపాటు విదేశీయులు కూడా ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన 20 మందికిపైగా ఈ దాడుల్లో మరణించారు. తమ దేశ పౌరులు ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా స్పందించారు. హమాస్ ఉగ్రవాదులు చిన్నారులను పొట్టబెట్టుకుంటున్న ఫొటోలు చూస్తానని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద దాడిని ఘోరమైన క్రూరత్వంగా అభివర్ణించారు.

**ఇజ్రాయెల్‌లోని పౌరుల కోసం భారత్ చర్యలు**

ఇజ్రాయెల్ దేశంలో భారతీయులుకూడా పెద్దసంఖ్యలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. దాదాపు 18,000 మంది ఇజ్రాయెల్‌లో ఉన్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ అజయ్' పేరుతో దేశ పౌరుల తరలింపు ప్రక్రియను గురువారం ప్రారంభించింది.

**ఆపరేషన్ అజయ్**

విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ 'ఇజ్రాయెల్ నుంచి తిరిగి రావాలనుకునే భారత పౌరుల కోసం 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభిస్తున్నట్లు' బుధవారం ట్విట్టర్‌లో ప్రకటించారు. భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి రావడానికి ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో తమ పౌరుల భద్రతకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఆపరేషన్ అజయ్‌లో మొదటి బ్యాచ్ భారతీయులను ≫2

## రాష్ట్రంలో ఓట్ల దొంగలు

### ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడండి: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని, ఈమేరకు ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం సచివాలయంలో ఫిర్యాదుచేశారు.. వైఎస్సార్సీ దొంగ ఓట్ల వ్యవహారాన్ని పూర్తి వివరాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కమిషన్‌ను కోరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ ఆవిర్భవించాకా, జగన్‌రెడ్డి వచ్చాక ప్రజా ఆమోదంతో గెలిచిన సందర్భాలు లేవన్నారు. ఎపుడూ మేనిప్లేట్ చేసి గెలవటం జగన్‌కు అలవాటైందన్నారు.. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ ఎలక్షన్స్, ప్రతి ఎన్నికల్లోనూ అదేవిధంగా గెలిచారన్నారు.. రానున్న కాలంలో అయినా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని టిడిపి భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఓట్ల దొంగలు రాష్ట్రంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఆ వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని చెప్పారు.. వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను బూత్‌లలో చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారనిఅన్నారు. జరుగుతున్న ఈ తతంగాన్ని స్టేట్ ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంలో కూడ చంద్రబాబు ఢిల్లీ వెళ్లి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు కూడ ఫిర్యాద చేసి ఉన్నారన్నారు.

### గంగాజలం జిఎస్‌టిపై ప్రభుత్వం వెనక్కి 5లో

వార్త


ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# వెట్టిచాకిరిలో రక్షకభటులు?


రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు ఇటు అధికారవర్గాలను కూడా ఇబ్బందికి గురి చేస్తున్నది. ఎర్ర బుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడానికి వీలుకల్పించే నిబంధనలు ఏనాడో రద్దుచేసినా ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. వాస్తవంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో సహా అన్నివాహనాలపై ఈ బుగ్గల సంస్కృతి కనుమరుగైపోతుందని ఆశించారు. అత్యవసరం సేవలు అందించే అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు. ఎర్రదీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్రమోటారు వాహన నిబంధనలు 1989 సవరణలు చేస్తున్నట్లు అప్పటి కేంద్రమంత్రి ప్రకటించారు. అంతేకాదు ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చడానికి వీలులేదని సైరన్‌లు కూడా రద్దు చేస్తున్నట్లు అప్పట్లో అధికారికంగా ప్రకటించారు. బుగ్గకార్లేకాదు విఐపి సంస్కృతి, వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీ వ్యవస్థ మన ప్రజాస్వామ్యంలో నేటికీ ఏదోఒక రూపంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఆర్డర్లీ వ్యవస్థన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే ఈ దుస్సంప్రదాయం కొనసాగుతున్నది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత పెంచేందుకు నాటి బ్రిటిష్ ప్రభువులు 1861లో ప్రవేశపెట్టిన పోలీసు చట్టం నేటికీ అమలవుతోంది. ఆ చట్టప్రకారమే పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు ఆర్డర్లీవ్యవస్థను బ్రిటిష్ పాలకులు రూపొందించారు. ఇటీవల మద్రాసు హైకోర్టు కూడా ఈ వ్యవస్థ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తుపాకుల ఫైరింగ్‌లలో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో ఇంటి పనులు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడేకాదు గతంలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికివచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సీటరీ అలవెన్సు కింద రూ.120 నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. ఒకటి రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా తర్వాత యధాతథంగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సీటరీ అలవెన్సు తీసుకుంటూనే ఆర్డర్లీని నియమించుకోవడంతో డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థ నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31 కాంపెన్సీటరీ అలవెన్సు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో వారిని నియమించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ వల్ల ముఖ్యంగా కిందిస్థాయిలో ఉన్న హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలా పాలకులు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ దూరంకాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్న వారు తమ గోడులను వెళ్లబోసు కున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకట నలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సంస్కృతి కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం ప్రతి లక్ష మంది జనా భాకు సగటున 222 మంది పోలీసు సిబ్బంది ఉండాలి. భారత్‌లో కేవలం 137మంది మాత్రమే ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సిబ్బందితో ఇంటి సొంత పనులు చేయించుకోవడం, మిగిలిన వారిపై పనిఒత్తిడి ఎంత పెంచుతుందో మనసు పెట్టి ఆలోచించాలి. అంతే కాదు గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక మరోదిక్కులేక ఇదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ పోస్టుగ్రాడ్యు యేషన్ చదివిన వారు కూడా క్యూ కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు నేతలు వ్యక్తిగత పనుల కోసం వాడు కోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకే చోట ఉండడం తుపాకి వాడే పద్ధతులను, విధానాలను మరిచిపోవడంతో అటెండర్లుగానే కొనసాగుతున్నారు. ఆర్డర్లీ పేరు అన్ని శాఖల్లో లేకపోయినా ఏరూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే. సాటిమానవులన్న విషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృథా చేయకు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### చిన్న రైల్వే స్టేషన్లపై చిన్నచూపు

కరోనా తర్వాత పలు చిన్నరైల్వేస్టేషన్లను రైల్వేశాఖ పట్టించుకోవడం తగ్గించేసింది. కరోనా కాలంలో రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ అనంతరం తిరిగి రైళ్లను నడుపుతున్నప్పటికీ పలు ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి నడుపుతుంది. ఈ కారణంగా చిన్న రైల్వేస్టేషన్లలో వీటిని నిలపడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుమార్గాలపై ఆధారపడాల్సి వస్తుంది. సరుకు రవాణాకు ఇబ్బంది పడటమే కాక అధిక వ్యయం ఖర్చు చేయాల్సి వస్తుంది. కూరగాయలు, పాలు, ఇతర చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా సమస్యలు తప్పడం లేదు. రైళ్ల నిలపకపోవడంతో ప్లాట్‌ఫారం, స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా కన్పిస్తున్నాయి. ఆదాయం సాకుగా చూపి చిన్న స్టేషన్లపై చిన్నచూపు చూపడం తగదు. ఆదాయమే పరమావధిగా కాక ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయిన పల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంతపెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వందమంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడంవలన కొనుగోలుదారులకు అమ్మకందారులకుచాలాఇబ్బంది కలుగుతున్నది. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక షెడ్లస్థానంలో శాశ్వతప్రాతిపదికన సాంకేతిక పద్ధతిలో మార్కెట్ నిర్మించి అన్ని వసతులు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### ఎందుకిన్ని పార్టీలు

రాజకీయ నాయకులకే కాదు ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి కూడాఅధికార దాహం, పదవీవ్యామోహం అనేవి చాలా ఎక్కువగా ఉంటున్నాయి. వీటికోసం ఎవరుపడితే వారు సొంత పార్టీలు పెట్టుకుని రాజకీయాల్లోకి వస్తున్నారు. తమ చేతలతో మాటలతోపాలనచేస్తున్నవారిని డిస్టర్బ్ చేస్తున్నారు. ఇలా చేయడంవల్ల ప్రజల మద్దతులభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడం కంటె మూర్ఖత్వం ఉండదు. వల్ల ప్రజల మద్దతు లభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడంకంటె మూర్ఖత్వం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాలనుండి అమెరికాదేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసం వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. ప్రతి యేటా లక్షలాది మంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా బాటపడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యం లేదు. హైదరాబాద్ నుండి ఖతార్, జర్మనీ, లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవై ఆరుగంటల సమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడంఇబ్బందికరంగా మారుతుంది. అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగా వెళ్లాలంటే సుమారు పదుమూడు గంటల సమయం పడుతుంది. కావున కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజధాని అయిన హైదరాబాద్‌నుండి నేరుగా విమాన సౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమర్థవంతమైన నాయకుని ఎన్నుకో..

ప్రస్తుతం సమాజంలో మంచి నాయకుల్ని ఎన్నుకోలేకపోతున్నాం. దానికి కారణం మనం అజ్ఞానంలో ఉండటమా మరేదైనా కారణాలు కావచ్చు. కొందరు నాయకులు ప్రజల మేలుని కోరకుండా పదవీవ్యామోహంలో పదవులు చేపట్టడం వల్ల అనుకున్నస్థాయిలో అభివృద్ధి సాధించలేకపోవడమే కాకుండా ప్రజల్లోకి వెళితే నాలుగు మాటలు అర్థవంతంగా, చైతన్యవంతంగా మాట్లాడలేకపోతున్నారు. కాబట్టి సమాజం మీద అవగాహన ఉండిసేవే లక్ష్యంగా ఉన్ననాయకున్ని ఎన్నుకోవడం ఉత్తమమైనది. తద్వారా సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

-కాల్వనిఖిత, సిద్దిపేట

### ఉగ్రవాదం అగ్రరాజ్యాల చలువ

ఇజ్రాయెల్‌పై హమస్ తీవ్రవాద సంస్థ దాడి ఫలితంగా వందలాది పౌరులు ప్రాణాలుకోల్పోవడం, కొనసాగుతున్న ఇజ్రాయెల్ ప్రతిదాడిలో అంతేస్థాయిలో గాజా పౌరుల ప్రాణాలు పోవడం అత్యంతబాధాకరం. భీకరపోరు ఆయాదేశాల మధ్యనున్న జాతి వైరానికి దర్పణం కాదు. ఏడు దశాబ్దాల క్రితం ఇజ్రాయిల్ పుట్టుక మొదలు పాలస్తీనాతో సమరం మొదలైంది. పాలస్తీనాను దశలవారీగా ఆక్రమిస్తూ దాడి చేస్తూ ఇజ్రాయెల్ తన బలం నిలుపుకుంటుంది. ప్రపంచ దేశాలుఏదోఒక వైపు నుండికాకుండా పై నుండి చూస్తేనే అసలు సమస్య అర్థమవుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులగణనపై చిత్తశుద్ధిలేని కేంద్రం!

*బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తుతరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి.*

**డా.యం. సురేష్ బాబు**

ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులాల సర్వే 2023 ఫలితాలను విడుదల చేసింది. ఇది ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిసి రాష్ట్ర మొత్తం జనాభాలో 63శాతం ఉన్నట్లు వెల్లడించింది. బీహార్‌లో నిర్వహించిన కులగణన మతాన్ని చీల్చేదిగా ఉందని ప్రధాని పరోక్షంగా వెల్లడించారు. అలాగే కులగణన అమలు చేయకుండా చేయాలని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేశారు. అమ్మా పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్లుంది కేంద్రం పోకడ. మరోవైపు తెలంగాణలో అరవైశాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. దేశంలోని రాజస్థాన్‌లో కులగణన ప్రక్రియ ప్రారంభమైనది. అన్ని రాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందే. బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 57 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్స్ కల్పించారు. ఓబిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవైశాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. ఇప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికలలోగా ఓబిసి వాటా భవిష్యత్తు ఏంటో తేల్చాలి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి ఉంటున్నది. బిసి కుల గణనను చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని సర్కారు ఆ పని చేయడం లేదు. తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు ముఖ్యమంత్రులు కులాల లెక్కలు తీయాలని కోరారు. అసెంబ్లీల్లో తీర్మానాలు సైతం చేశారు. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.



బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబిసిల్లో 983 కులాలకు ఐదేళ్లగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బిసిల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 57 శాతం బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతోపాటు బిసిలకు వచ్చే వాటాను కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబిసి వర్గాలకు ఎక్కడ నుంచి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే. కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం, అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లేనా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేకపోవడంతో పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీంతీర్పు ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. బిసి బిల్లును పార్లమెంటులో అడ్డుకొని బిసిలకు దక్కకుండా అప్పట్లో కేంద్రంలో ఉన్న పార్టీయే చేసిందనే ఆరోపణలున్నాయి. బిసి కులగణనను చేయకుండా మొత్తం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల చట్టసభలలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సీట్లు అన్ని కేంద్రప్రభుత్వంలోని అగ్రవర్గాలు, అగ్రకులాలు అనుభవిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలి. బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తు తరాలు నిందించకూడదు. ఒబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడం తోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. ●

# మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తారా?



ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్టు

ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. పార్టీలు సైతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈనెల 15న మేనిఫెస్టోను విడుదల చేస్తామని అధికార బిఆర్ఎస్ ప్రకటించింది. ఇంకా కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని బిజెపి పేర్కొంటున్నది. దీంతో ప్రజలకు ఏం కావాలో ప్రధాన పార్టీలు ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తీవ్ర జాప్యమున్నా ఎన్నికల కదనరంగంలో మాత్రం కాంగ్రెస్ ముందుగానే దూకిందని చెప్పాలి. గత మేలో వరంగల్‌లో రాహుల్ గాంధీతో సభ నిర్వహించి 'రైతు డిక్లరేషన్'ను 'హస్తం' పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వస్తే రైతులకు ఏమేం చేస్తామో ఆ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ, యూత్ డిక్లరేషన్లను ప్రకటించింది. దీంతోపాటు మహిళా, బిసి, వివిధ డిక్లరేషన్లను ప్రక టించడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయి. అయితే మేనిఫెస్టోను ఇప్పటికీ ఎందుకు ఫైనల్ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కమిటీ ఇంకెంత కాలం అభిప్రాయాలను సేకరిస్తుందోననే అనుమానం కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నెలకొన్నది. ఈ కసరత్తును త్వరగా ముగించి మేనిఫెస్టోను ప్రకటించకపోతే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కష్టమవుతుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నది. అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి దూకుడు మీదున్న బిఆర్ఎస్ ఇప్పటికీ తన మేనిఫెస్టోను విడుదల చేయలేదు. అయితే అక్టోబరు 15న రిలీజ్ చేస్తామని ఇటీవల డేట్‌ను ఫిక్స్ చేసింది. పదేళ్లుగా అధి కారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజలకు ఏం కావాలో ఇంకా తెలుసు కోలేకపోయిందా అనే ప్రశ్న సామాన్యుల నుంచి వ్యక్తమవుతు న్నది. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయింది. దీంతో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చేస్తే బడ్జెట్ సెట్ చేయడం కష్టమేనని బిఆర్ఎస్‌కు అనుభవపూర్వకంగా తెలుసు. దీంతో అధికారంలో ఉన్నప్పుడే గృహలక్ష్మి, బిసి, మైనార్టీలకు చేయూత లాంటి స్కీమ్స్‌ను ముందుగానే ప్రవేశపెట్టి అమలును స్టార్ట్ చేసింది. అయితే తూతూ మంత్రంగా అమలు చేయడంతో వీటివల్ల ప్రజల్లో పార్టీ పట్ల పాజిటివిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తుండడంతో తప్పనిసరిగా మేనిఫెస్టోలో పలు హామీలను చేర్చేందుకు బిఆర్ఎస్ రెడీ అయినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహాలక్ష్మి పేరుతో 'హస్తం' ఇచ్చిన గ్యారంటీలకు దీటుగా మహిళల కోసం కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్ భావి స్తున్నది. మహిళల కోసం బిఆర్ఎస్ తెచ్చే స్కీమ్ ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ చేస్తుందని మంత్రిఒకరు వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. అయితే మేనిఫెస్టో రిలీజ్‌లో ఆలస్యం చేస్తుండడంతో అది పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలమా అనే అనుమానం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నది. కర్ణాటక ఎలక్షన్స్ కంటే ముందు తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే. అయితే కన్నడ ఓటర్లు బిజెపిని తిరస్కరించడంతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. మరోవైపు బండి సంజయ్‌ను స్టేట్ చీఫ్ పదవి నుంచి తొలగించడంతో బిజెపి పతనం మొదలైంది. అయితే మేనిఫెస్టో తయారీని ఆపార్టీ లైట్ తీసుకుంటున్నట్లు అర్థమవుతున్నది. తాము ఉచితాలకు వ్యతిరేకమని ఇప్పటికే పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు బహిరంగంగానే చెబుతారు. సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతారు. దీంతో బిజెపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లోనూ ఆసక్తి కనిపించడం లేదు. అందుకే మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ అంతశ్రద్ధ తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. షెడ్యూల్ రావడానికి ఐదు రోజుల ముందు మాజీ ఎంపి వివేక వెంకటస్వామి నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ కూడా మేనిఫెస్టోపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికీ అభిప్రాయాల సేకరణలోనే ఆ కమిటీ ఉన్నది. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉచితవిద్య, ఉచిత వైద్యం, అందచేస్తామని ప్రకటించారు. ఇది నోటిమాటగానే తప్పా దీన్ని ఎలా అమలు చేస్తారో క్లారిటీ ఇవ్వలేదు. అయితే దశాబ్దాలుగా ప్రజలను పాలించిన, పాలిస్తున్న పార్టీలు ప్రజలకు ఏం కావాలో ఇప్పటికీ తెలుసుకోకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఆగేదెప్పుడు?

**డాక్టర్ కె.ఆసయ్య**

ఇజ్రాయెల్‌పై పాలస్తీనా టెర్రరిస్టు గ్రూపు హమాస్ జరిపిన మిస్సైళ్ల దాడులు హఠాత్తుగా చేయడం వలన దాదాపు 300 మంది మరణించగా 1750 మందికిపైగా గాయపడడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం హమాస్ మిస్సైళ్లను ఇజ్రాయెల్ ప్రజల నివాసాల మీద వేయడంతో వెంటనే ఇజ్రాయెలీ సైన్యం తిరిగి దాడులు చేయడంతో పాలస్తీనీయులు చనిపోవడంతో 1600 మంది గాయపడడం జరిగింది. ఇజ్రాయెల్ ప్రధాని నేతానాహ్యూ దేశంలో అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. దానితో పాలక ఆర్మీ త్రివిధ దళాలు అప్రమత్తమై యుద్ధసన్నద్ధులు అయ్యాయి. హమాస్ పాలస్తీనీయులకు సౌది అరేబియా, ఇరాన్‌లు మద్దతు ప్రకటించాయి. వీటికి తోడు పాలస్తీనీయులకు రష్యా దాని మిత్ర దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెలు అత్యయిక పరిస్థితికి, ఇజ్రాయెలు దాడులకు అమెరికా అన్ని విధాలుగా మద్దతును తెలిపింది. యుద్ధానికి కావలసిన యుద్ధ సామాగ్రి మోరల్ సపోర్టు చేయడానికి నిర్ణయించింది. పాలస్తీనా ప్రాంతంలోని గాజా ప్రాంతంలో బంకర్లలో నివసిస్తూ హఠాత్తుగా ఇజ్రాయెలీయుల మీద దాడులు చేయడానికి సిద్ధంగా ఉండి సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయ అధికారం బలహీనమవ్వడం అంటే నెతానాహ్యూకు, తమ పార్టీకి పూర్తి మెజార్టీ ఎన్నికలలో లభించకపోవడంతో నెతానాహ్యూ మూడు నెలల్లో ఎన్నికలు మూడు సార్లు జరగడంతో నెతానాహ్యూకు పూర్తి మెజార్టీ లభించకపోవడంతో ఆ ప్రభావం ఇంటెలిజెన్స్, సర్వయిలెన్స్, సిస్టమ్స్, రక్షణ, త్రివిధ దళాలు పట్టుపై లూస్‌నెస్ ఏర్పడి అప్రమత్తత రక్షణ వర్గాలలో కరవైంది. ఇజ్రాయెలు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతమైన గాజా ప్రాంతంలో దాగిన హమాస్ ఉగ్రవాదులు అదనంగా ఎంచుకొని ఇజ్రాయెలీయులపై దండయాత్రకు పాల్పడి విచ్చలవిడిగా మిస్సైళ్లను ఉపయోగించి పౌరులపై వదిలింది. దీనికి స్పందించిన ఇజ్రాయెల్/ రక్షణ దళాలు దాడులు చేశాయి. విజయవంతంగా హమాస్ దాడులను తిప్పికొట్టినాయి. ఈ ఇజ్రాయెలు మధ్య ఆసియా దేశాలతో కలిసి పనిచేయడానికి ఇటీవల సంయుక్తంగా పనిచేయడానికి నిర్ణయించాయి. అరబ్బులు, యూదులు, ముస్లింలు మధ్య నుంచి ఆలోచనలు చోటు చేసుకొన్నా వాటిని అమలు చేయడం ద్వారా మధ్య ఆసియా దేశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంచుకొనే లోపల హమాస్ దాడులవల్ల అన్ని ఆశల మీద నీళ్ల చల్లినట్లయింది. తిరిగి పాత వైరుధ్యాలకు జీవం పోసుకున్నట్లయింది. 1948 మే 16న ఇజ్రాయెల్ బెల్‌ఫోర్టు ప్రకటనతో అవతరించాక అరబ్బు దేశాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్, తదితర దేశాలు దాడులు చేశాయి. పలుసార్లు ఇజ్రాయెల్ యూదులను మట్టుపెట్టాలని ఎంచి ఎన్నోసార్లు దాడులు చేశాయి. అయినా ఇజ్రాయెలుకు అగ్రరాజ్యం పెద్ద దేశాలు సహకారంతో అరబ్బు దేశాలను ఇజ్రాయెలు నియంత్రించగలిగింది. 1973, 1977 లలో అరబ్బులను కలిసి కట్టుగా



యుద్ధం చేయగా ఇజ్రాయె యూదులదే పైచేయి అయింది. ఇజ్రాయెల్‌ను సుయాజ్ కాలువ, గాజాస్ట్రిప్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుటకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీల మద్దతు విజేతగా నిలబడటయే కాక ఇజ్రాయెలు గెరిల్లా టాక్టిక్ యుద్ధం దాడులకు జయించి అగ్రరాజ్యం అమెరికాకు మద్దతుతో నిలదొక్కుకున్నదనుట సత్యదూరం కాదు. ఇజ్రాయెల్ యూదులు తెలివి మంతులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెద్ద దేశాలకు యూదులకు విరుద్ధంగా పనిచేయగా మొత్తం యూదులు ఐరోపా, అమెరికా తదితర దేశాలకు తరలిన యూదులు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతూ సహాయపడ్డారు. ముఖ్యంగా అమెరికా చేరిన యూదులు షిప్పింగ్, రవాణా, ఎయిర్ స్పేస్ రంగంలోను, ఆయుధాల ఉత్పత్తి రంగంలో వెలుగొంది మొత్తం అమెరికా బ్యాంకు లను బలపరిచి ధనిక దేశం చేశారు. అంతేగాక అమెరికా బ్యాంకుల నుంచి యూదులు తమ డిపాజిట్లు తీసుకుంటే ఆ బ్యాంకులు గుల్లపోయి దివాలా తీస్తాయి. అందుకే అన్ని రంగాల్లో యూదులు వ్యాపారాలను ప్రోత్సహించి తద్వారా అమెరికన్లు ఇజ్రాయెలును మద్దతునిచ్చేట్లు చేసుకొన్నారు. మరో విధంగా చూసినా యూదులకు ప్రపంచంలో ఏకైక దేశం ఇజ్రాయిల్. దీనికి అన్ని రకాలుగా సపోర్టు పలుకుతున్నారు. యూదులు నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు తెలివిమంతులని పేరు పొందారు. ప్రపంచంలో నోబెల్ బహుమతులను సాధించుకున్న శాస్త్రవేత్తలలో యూదులే అధికంగా ఉండటం గమనార్హం. ఇజ్రాయెలు ఆరోగ్యం, వైద్యరంగం వ్యవసాయంలలో ప్రసిద్ధి చెందింది. నూతన ఆర్థిక వంగడాలు విత్తనాలు కనిపెట్టడం, స్ప్రింకర్‌ఇరిగేషన్ అభివృద్ధి తయారుచేసిన శాస్త్రవేత్తలున్నారు. మానవ బాంబునూ కనిపెట్టింది కూడాయూదులే. ఎ.కె 47 గన్‌లను ఫైటర్ హెలికాప్టర్లను ప్రపంచానికి అందించిన వారు కూడా ఆయా దేశాలలో నివసించిన యూదు శాస్త్రవేత్తలే కారణం అయ్యారు. దానితో ఇజ్రాయెల్‌పై చుట్టుపక్కదేశాలు అసూయా, ద్వేషం, కార్పణ్యంతో తరచు ఇజ్రాయెలీ యూదులపై యుద్ధం చేయడం, వారిని నష్టపరచడం సహజంగా జరుగుతూనే ఉండేది. ఇప్పుడు మరి రెండు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న దేశపు చుట్టుపక్కల అరబ్బుదేశాలు కక్షకట్టి యూదులపై దండెత్తి యుద్ధంచేసి నష్టపరుస్తున్నాయి. అంతేగాక హమాస్ అనే ఉగ్రవాద సంస్థ పాలస్తీనీయులది. యూదులను నాశనం చేసి యూదులకు ఇజ్రాయెలీ లేకుండా చేయడానికి హమాస్ 1996లో ఏర్పడింది. ఆనాటి నుండి హమాస్ అరబ్బుల మద్దతు ఉగ్రవాద వ్యవస్థగా పనిచేస్తుంది. ఇజ్రాయెలీయులు దేశాన్ని ఐక్యరాజ్యసమితి టెర్రరిటస్టు దేశంగా ప్రకటించింది. ఆ తరువాత ఇజ్రాయెలు దేశంలో ఎన్నో ఉగ్రవాదాలుకు మద్దతునిస్తూ వస్తుంది. ఇజ్రాయెలు దేశం మానవ బాంబు తయారు విధానాన్ని రహస్య వ్యవస్థ ద్వారా అందించడమేకాక ఆయా మిలిటరీ గ్రూపులకు శిక్షణ, తర్ఫీదునివ్వడం ద్వారా లాభాలు పొందుతుంది. యూదు దేశం వారు ఎప్పుడు అర్బు దేశాలతో ఘర్షణ, దాడులు, యుద్ధాలకు తరచు తోద్పడుతుంది. ఇప్పుడు అవే ఉగ్రవాదులు హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు సృష్టించుతున్నారు. ఇజ్రాయెలు దేశంలో యుద్ధం వచ్చినప్పుడు బంకర్లలో తలదాచుకొంటారు. ఇజ్రాయెలు హమాస్ దాడుల వలన దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఎదురు దాడులతో గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఇరాన్, సౌదీ అరేబియాకు అమెరికా ఇచ్చిన డబ్బుతోనే తిరిగి యూదుల మీద దాడులు చేసి మట్టుపెట్టడానికి ప్రయత్నించి వారే మట్టి కలిసిపోవడం జరిగింది. ఇందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఆర్థిక, ఆయుధ సహాయం సాంకేతిక పరిజ్ఞానమే కారణం. ●



గురువారం ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్‌లో గిరిజన ప్రాంతాలను సందర్శించి డ్రమ్స్ వాయిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

# బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల నాటి ఈ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ధృవీకరించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అతడి శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. 2008 సెప్టెంబరు 13న ఢిల్లీలోని ఐదుచోట్ల ప్రదేశాల్లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఆ ఘటనలో 39 మంది మృతిచెందగా మరో 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన ఆరు రోజులకు ఢిల్లీ స్పెషల్ పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా ఓ ఆపరేషన్ చేపట్టారు. ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో జామియా నగర్‌లోని బాట్లా హౌస్ ప్రాంతంలోని ఓ భవనానికి వెళ్లారు. పోలీసులను చూసి వెంటనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ శర్మ అమరుడయ్యారు. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఆరిజ్‌ఖాన్, షాజాద్ అహ్మద్ పరారయ్యారు. ఇందులో షాజాద్‌ను 2010లో పోలీసులు అరెస్టు చేశారు. 2013 జులైలో అతనికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. పరారీలోని ఆరిజ్‌ఖాన్‌ను పదేళ్ల తర్వాత 2018లో నేపాల్‌లో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ తర్వాత ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చింది. ఇది అరుదైన కేసుల్లో ఒకటిగా పేర్కొన్న న్యాయస్థానం అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. దీంతోపాటు రూ.11లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ.10 లక్షలను మోహన్‌చంద్ శర్మ కుటుంబానికి ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రయల్ కోర్టు ఏ దోషికైనా ఉరిశిక్ష విధిస్తే ఆ తీర్పును హైకోర్టు పరిశీలించి శిక్షను ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆరిజ్‌ఖాన్ శిక్షను ధృవీకరించేందుకు హైకోర్టుకు రిఫరెన్స్ రాగా అతడి శిక్షను జీవితఖైదుకు తగ్గిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అప్పట్లో బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌పై రాజకీయ దుమారం రేగింది. ఇది నకిలీ ఎన్‌కౌంటర్ అని హక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు విమర్శించాయి. అమాయకులైన యువకులను పోలీసులు హత్య చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ఎన్‌కౌంటర్‌పై విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పోలీసులకు క్లీన్‌చిట్ లభించింది.

# గంగాజలంపై జిఎస్టీ: విమర్శలతో వెనక్కితగ్గిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** పవిత్ర గంగాజలంపై 18 శాతం జీఎస్టీ విధించడం పట్ల నరేంద్ర మోడీ సర్కార్ లక్ష్యంగా విపక్షాలు విరుచుకుపడటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రజలు గంగా నదిలో స్నానం చేసి పూజాదికాలు నిర్వహించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. గంగాజలంపై జీఎస్టీని మినహాయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు వివరణ ఇచ్చింది. ప్రధాని మోడీ సారథ్యంలోని కాషాయ సర్కార్ పవిత్ర గంగాజలంపై 18 శాతం జీఎస్టీ విధించడం దారుణమని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రతి భారతీయుడి పుట్టుక నుంచి మరణం వరకూ మోక్ష సాధనంగా గంగామాతను భావిస్తారని ఖర్గే ట్వీట్ చేశారు. మోడీజీ మీరు ఈ రోజు ఉత్తరాఖండ్‌లో ఉండగా, మీ ప్రభుత్వం పవిత్ర గంగాజలంపైనే 18 శాతం జీఎస్టీ విధించింది. గంగాజలాన్ని ఇంటికి తీసుకువెళ్లేందుకు ఆర్డర్ ఇచ్చిన వారిపై పన్ను భారం అధికంగా ఉంటుందని, ఇది మీ ప్రభుత్వ నిర్వాకమని ఖర్గే ఆరోపించారు. గంగాజలంపై 18 శాతం జీఎస్టీ విధించడాన్ని ఛత్తీస్‌గఢ్ సీఎం, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ తప్పుపట్టారు. ఇది నకిలీ రామభక్తి అంటూ విమర్శలు గుప్పించారు. గంగాజలంపై పన్ను భారం రాజకీయ మలుపు తీసుకోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. గంగాజలానికి పన్ను మినహాయింపు ఉంటుందని సిబిఐసి ట్విటర్ వేదికగా వివరణ ఇచ్చింది.



# రష్యా బయటకు పుతిన్.. ఈ యేడాదిలో తొలిసారి!



**మాస్కో,అక్టోబరు12 :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాదిలో తొలిసారి స్వదేశం దాటి బయటకు వచ్చారు. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ శిఖరాగ్ర సదస్సు (సిఐఎస్)లో పాల్గొనేందుకు గానూ ఆయన కిర్గిస్తాన్ చేరుకున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసిసి) అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం గమనార్హం! 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి పుతిన్.. అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియట్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి వెళ్లలేదు. రష్యాతోపాటు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతాలకు వెలుపల పుతిన్ పర్యటించడం ఈ ఏడాది ఇదే తొలిసారి. 2023 ప్రారంభంలో పుతిన్ ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, అలాగే క్రిమియాను సందర్శించారు. ఈ ఏడాది మార్చిలోని పుతిన్‌పై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది. అందులో సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆగస్టులో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు పుతిన్ హాజరుకాలేదు. జీ20 నిబంధనలను భారత అమలు చేయాల్సి ఉన్నప్పటికీ.. ఢిల్లీలో జరిగిన జీ20 సమావేశానికి రాలేదు. అయితే, ఈ నెలాఖరున చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కిమ్ రష్యా పర్యటన సందర్భంగా ఉత్తర కొరియా ఆహ్వానాన్ని అంగీకరించినప్పటికీ.. అది ఎప్పుడనే స్పష్టత లేదు. పుతిన్ గురువారం కిర్గిజ్ అధ్యక్షుడు సదర్ జపారోవ్‌తో సమావేశం కానున్నారు. శుక్రవారం కామన్ వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ సమ్మిట్లో పాల్గొంటారు. అజర్ బైజాన్, బెలారస్, కజకిస్తాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిసాథన్ దేశాధినేతలు కూడా హాజరు కానున్నారు. ఇవన్నీ మాజీ సోవియట్ యూనియన్ దేశాలే. మాస్కోతో సంబంధాలు దిగజారిన నేపథ్యంలో.. అర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పాషిన్యాన్ సదస్సుకు గైర్హాజరు కానున్నారు.

# గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ దళాలు

## గాజా సరిహద్దులో ప్రకంపనలు

**జెరుసలెం,గాజా,అక్టోబరు 12 :** హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతోంది. ఇప్పటి వరకు కేవలం వైమానిక దాడులు మాత్రమే జరిపిన ఇజ్రాయెల్ దళాలు.. ఇకపై గాజాలో అడుగు పెట్టడానికి (గ్రౌండ్ ఆపరేషన్) సిద్ధమవుతున్నాయి. అయితే, దీనిపై రాజకీయ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. మరోవైపు తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై నేతల నుంచి నిర్ణయం వెలువడిన వెంటనే రంగంలోకి దిగుతాయని ఇజ్రాయెల్ ఆర్మీ అధికారిక ప్రతినిధి రిజర్డ్ హెచ్ గురువారం మీడియా సమావేశం వెల్లడించారు.హమాస్ గ్రూప్ ఉనికి భూమిపై లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం 3,60,000 రిజర్వు ఆర్మీని రంగంలోకి దింపింది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల చేతిలో ఇజ్రాయెల్ వాసులు బందీలుగా ఉండటంతో గ్రౌండ్ ఆపరేషన్ విషయంలో ఇజ్రాయెల్‌సైన్యం ఆచితూచి వ్యవహరిస్తోంది. గాజాలో జనసాంద్రత అధిక. దీంతో ఇజ్రాయెల్ సైన్యానికి ఇక్కడి వీధుల్లో మిలిటెంట్ల వేట కత్తిమీద సాములాంటిది. కానీ, అర్బన్ వార్ఫేర్‌లో ఇజ్రాయెల్ సైన్యానికి అద్భుతమైన అనుభవం



ఉంది. ఇందుకోసం వేల సంఖ్యలో ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోకి ప్రవేశించి హమాస్ మిలిటెంట్లను ఏరివేస్తాయని అంచనా గాజాలోకి హమాస్‌కు ఆయుధాలు అందకుండా భూ, జల వాయుమార్గాలను ఇజ్రాయెల్ మూసివేసింది. ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసింది.హమాస్ విలిటెంట్లు ఉపయోగిస్తున్న కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసింది. గ్రౌండ్ ఆపరేషన్ మొదలైన తర్వాత ఇజ్రాయెల్ దళాలు గాజాలోని ప్రతి ఇంటికి హమాస్ మిలిటెంట్లు వెతికి మరీ మట్టుబెడతాయి. అయితే , గాజాలోని సొరంగాల నెట్‌వర్క్‌లో నక్కిన వారిని బయలకు తీసకొచ్చి అంతం చేయడం ఇజ్రాయెల్ ముందున్న అతి పెద్ద సవాల్ మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశలలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా.. మిటిటెంట్లను మట్టుబెట్టాల్సి రావడం ఇజ్రాయెల్ దళాలుకు ఆపరేసన్ సంక్షిష్టంగా మార్చేశాయి.

### పాలస్తీనా కోసం సౌదీ-ఇరాన్ నేతల ఫోన్

హమాస్ ఉగ్ర కేంద్రమైన గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యుద్ధ పరిస్థితులపై ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ, సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరాన్, సౌదీ మధ్య కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వానికి ముగింపు పలికేలా ఇటీవల ఈ రెండు దేశాలు చారిత్రక ఒప్పందం చేసుకున్న తర్వాత వీరిద్దరూ మాట్లాడుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. వీరిద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. పాలస్తీనాలో యుద్ధ నేరాలకు ముగింపు పలకాల్సిన అవసరంపై రైసీ, సల్మాన్ చర్చించినట్లు ఇరాన్ ఒక కథనంలో వెల్లడించింది. ఈ యుద్ధాన్ని నిలిపివేసేందుకు సౌదీ రాజ్యం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అన్ని అంతర్జాతీయ, ప్రాంతీయ భాగస్వాములతో చర్చలు జరుపుతోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక ప్రజల ప్రాణాలు పోవడాన్ని సౌదీ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. పాలస్తీనా ప్రజలకు చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించడం, ఆ ప్రాంతంలో శాంతి స్థాపక చర్యలకు సౌదీ మద్దతిస్తుంది అని యువరాజు ఇరాన్ అధినేతకు హామీ ఇచ్చినట్లు సౌదీ కథనం వెల్లడించింది. ఇరాన్, సౌదీ అరేబియా మధ్య కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలికేలా ఈ యేడాది మార్చిలో కీలక పరిణామం జరిగింది. చైనా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య దౌత్య ఒప్పందం కుదిరింది. పరస్పరం దౌత్య కార్యాలయాలను తెరిచేందుకు రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాధినేతలు నేరుగా మాట్లాడుతున్నారు. ఇక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ పాలస్తీనాకు ఇరాన్ మద్దతు ప్రకటించిన విషయం విదితమే. హమాస్ దాడుల వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అంతకు ముందు వార్తలు కాగా, వాటిని టెహ్రాన్ ఖండించింది.





### మోగిన రాకెట్ సైరన్
### ఇజ్రాయెల్‌లో ప్రాణభయంతో పరుగులు తీసిన బ్రిటన్ మంత్రి!

హమాస్-ఇజ్రాయెల్ మధ్య మొదలైన భీకర పోరు విదేశీయులకు ప్రాణాంతకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రతి క్షణం వారు భయంభయంగా జీవిస్తున్నారు. యుద్ధం వేళ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లైవర్లీకి ఓ చేదు అనుభవం ఎదురైంది. ఒక దశలో ఆయన ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి తలెత్తింది. అసలేం జరిగిందంటే..హమాస్ దాడుల్లో గాయపడిన వారిని కలిసేందుకు బ్రిటన్ మంత్రి జేమ్స్ క్లైవర్లీ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా అక్కడి నేతలతో భేటీ అయ్యారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఓఫాకిమ్‌లో ఆయన పర్యటిస్తుండగా, రాకెట్ దాడి జరగనుందని హెచ్చరిస్తూ సైరన్ మోగింది. ఇంతలోనే గాజా నుంచి ఇజ్రాయెల్ వైపుగా ఓ రాకెట్ దూసుకొచ్చిన ఈ పరిస్థితుల్లో జేమ్స్ ప్రాణ భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. దీనికి సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. హమాస్ నుంచి రాకెట్ దూసుకు రావడంతో ఆయన పరుగులు తీశారని పేర్కొంది. యుద్ధ భూమిలో తన అనుభవాన్ని జేమ్స్ ఎక్స్ వేదికగా పంచుకొన్నారు. 'ఇజ్రాయెల్‌లో లక్షలాది మంది నిత్యం ఎదుర్కొంటున్న సమస్యను నేను ప్రత్యక్షంగా అనుభవించాను. అందుకే ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాము' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హమాస్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 1200 మందికిపైగా ఇజ్రాయెలీ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. ప్రతిదాడిలో గాజాలో 900లకుపైగా మరణించినట్లు చెబుతోంది.

### ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం హమాస్ కమాండర్ ప్రకటన

ఓ వైపు గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా, హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కనిపిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు. హమాస్ కమాండర్ మహ్మౌద్ అల్ జహార్ మాట్లాడిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహార్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కల్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ విడియోలో జహార్ మాట్లాడుతూ, 'ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు, ఇంకెక్కడా చోటు చేసుకోకూడదు' అని అన్నాడు. హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహార్ విడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ఈ విడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీచేశారు. హమాస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం, త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే, ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.




# బీహార్ రైలు ప్రమాదం: రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఏడుకు పెరిగిన మృతుల సంఖ్య

**పాట్నా, అక్టోబరు 12:** బీహార్ రాష్ట్రంలో బుధవారం రాత్రి రైలు ప్రమాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని రఘురాథ్ స్టేషన్ సమీపంలో బుధవారం కామాఖ్య వెళ్లే నార్త్-ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు భారతీయ రైల్వే అధికారి మీడియాకు తెలిపారు. రైల్వే అధికారి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి బక్సర్ సమీపంలోని రఘునాథ్‌పూర్ స్టేషన్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కాగా అస్సాంలోని గౌహతి సమీపంలోని కామాణ్యకు సూపర్‌ఫాస్ట్ రైలు వెళ్తోంది. 'ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి కామాఖ్యకు వెళ్తున్న రైలు నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు బుధవారం దానాపూర్ డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయి' అని రైల్వే అధికారి వెల్లడించారు. రైలు ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో కాపాడాలంటూ కేకలు వేశారు. ఈ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు కొనసాగాయి. కాగా, ఎమర్జెన్సీ కాంటాక్ట్ కోసం ఉత్తర రైల్వే హెల్ప్‌లైన్‌ను షేర్ చేసింది. క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులను వీలైనంత త్వరగా ఘటనా స్థలికి పంపాలని విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, బక్సర్, అర్రా జిల్లా అధికారులను ఆదేశించినట్లు బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం డిప్యూటీ జనరల్‌తో పాటు ఇతర అధికారులతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడినట్లు కేంద్ర మంత్రి అశ్విని చౌబె తెలిపారు. రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు రైల్వేశాఖ రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కూడా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు పరిహారం ప్రకటించారు.

# ఉగ్రవాది నా దగ్గరే ఉన్నాడు.. ఏ క్షణమైనా కాల్చేస్తాడు..
## యుద్ధభూమి నుంచి కుటుంబానికి మెసేజ్ చేసిన ఇజ్రాయెల్ యువతి

**జెరూసలేం, అక్టోబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో కన్నీళ్లు పెట్టించే ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించిన తొలి రోజు ఓ మ్యూజిక్ ఫెస్ట్‌పై దాడి చేసి పలువురిని చంపేసి ఓ యువతిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన విడియో ఒకటి అప్పట్లో వైరల్ అయింది. తనను వదిలేయాలని వేడుకున్నా వారు కనికరించలేదు. ఓ కుటుంబాన్ని బందీగా చేసుకున్న మిలిటెంట్లు వారి 18 యేళ్ల కుమార్తెను వారి కళ్లముందే కాల్చేశారు. అక్క కావాలంటూ తోబుట్టువులు ఏడుస్తున్న విడియో ప్రపంచంతో కన్నీరు పెట్టింది. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోని 77వ బెటాలియన్‌లో సైనికురాలిగా పనిచేస్తున్న 19 యేళ్ల కార్పొరల్ నామా బోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబసభ్యులకు పంపిన సందేశం ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. హమాస్ సాయుధుడి దాడిలో బోని తలకు తీవ్ర గాయమైంది. బాధను అనుభవిస్తూనే అతడి నుంచి ఎలాగోలా తప్పించుకుంది. ఓ తాత్కాలిక షెల్టర్‌లోకి వెళ్లిన ఆమె అక్కడి నుంచి కుటుంబసభ్యులకు మెసేజ్ చేసింది.'మీ గురించి నేను చాలా చింతిస్తున్నాను. నా తలకు తీవ్ర గాయమైంది. నాకు దగ్గరల్లోనే ఉగ్రవాది ఉన్నాడు. ఏ క్షణాన్నైనా నన్ను కాల్చేయొచ్చు. ప్రస్తుతం నేను గోలానీ బ్రిగేడ్‌కు చెందిన గాయపడిన సైనికుడితో ఉన్నాను. ఇక్కడ మాకు ఎలాంటి బలగాలు అందుబాటులో లేవు' అని ఆ మెసేజ్‌లో ఆమె పేర్కొంది. ఆ తర్వాత కాసేపటికే మరో మెసేజ్ పంపుతూ,'ఇక్కడున్న ఉగ్రవాది దతూరంగా వెళ్లేలా కనిపించడం లేదు. ఎవరో అరుస్తున్నట్లు నాకు వినిపిస్తోంది. అక్కడ ప్రాణనష్టం బాగా జరిగినట్లు కనిపిస్తోంది' అని అందులో పేర్కొంది. ఉదయం వరకు బోని నుంచి మెసేజ్‌లు వచ్చాయని, ఆ తర్వాత ఆగిపోయినట్లు బోని బంధువుతెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించగా బోని ఆసుపత్రిలో చేరినట్లు తెలిసినా ఆమె పరిస్థితి గురించి మాత్రం తెలియరాలేదు. ఆమె బతికే ఉందని భావిస్తున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఇలాంటి ఘోరాలను చూస్తాననుకోలేదు
## హమాస్ నరమేధంపై బైడెన్ ఆవేదన!





**వాషింగ్టన్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చిన్న పిల్లల తల్లులను తెగ్గోసే చిత్రాలను చూస్తానని జీవితంలో ఎన్నడూ అనుకోలేదని బైడెన్ వ్యాఖ్యానించారు. దీన్ని అత్యంత పాశవికమైన దాడిగా అభివర్ణించిన ఆయన, జీవితంలో అత్యంత ఘోర కలిని చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు, పౌరులపై భీకర దాడులు చేసిన విషయం విదితమే. హమాస్ వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతి దారుణంగా చంపేశారని ఐడిఎఫ్‌సి ప్రకటించిన నేపథ్యంలో బైడెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. బైడెన్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం అధికారి ఒకరుట వివరణ ఇచ్చారు. హమాస్ ఘోరాలకు సంబంధించిన చిత్రాలను అధ్యక్షుడు స్వయంగా చూడలేదని తెలిపారు. అయితే ఇజ్రాయెల్‌లో వారు సృష్టిస్తోన్న విధ్వంసానికి సంబంధించి అందిన నివేదికల ఆధారంగానే ఆయన స్పందించారని వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో పలువురు అమెరికా పౌరులు మరణించినట్లు బైడెన్ ధ్రువీకరించారు. మరోవైపు బైడెన్ అమెరికాలోని యూదుల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే హమాస్‌కు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను కూడా హెచ్చరించినట్లు బైడెన్ వారికి వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రికత్తలను మరింత తీవ్రం చేయొద్దని, ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో నిరంతరం వాకబు చేస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని సహించేది లేదనిస్పష్టం చేశారు. యూదు ప్రజల భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. నిరంతరం ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తామన్నారు.

# యుద్ధం వేళ.. ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన అమెరికా విదేశాంగ మంత్రి



**జెరుసలెం,అక్టోబరు12 :** హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నవేళ కీలకపరిణామం చోటు చేసుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ దేశప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహు, అధ్యక్షుడితోపాటు ఇతర ముఖ్యనేతలతో బ్లింకెన్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా యుద్ధ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన సాయం, ఆమెరికా మద్దతు వంటి అంశాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోని బ్లింకెన్ టెల్ అవీన్ సమీపంలోని బెన్ గురియన్ ఇంటర్నేషనల్ ఎయిపోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఎలీ కోహెన్‌తోపాటు ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన ఆయన..ఇజ్రాయెల్‌లో ఉన్న నేను.. ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నా. ఇజ్రాయెల్ పౌరులకు ఆమెరికా అండగా ఉంటుంది. అంతేకాకుండా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పనిచేస్తాం అని పేర్కొంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి నేతన్యాహు, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోక్‌తోపాటు ఇతర ముఖ్య అధికారులతో బ్లింకెన్ బేటీ కానున్నారు. అక్కడి అమెరికా రాయబార కార్యాలయ సిబ్బందితోనూ సమావేశమవుతారు. అనంతరం పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్, జోర్డన్ రాజు అబ్దుల్లాతోనూ బ్లింకెన్ శుక్రవారం భేటీ అవుతారు.మరోవైపు హమాస్‌పై ప్రతిదాడులు మొదలు పెట్టిన ఇజ్రాయెల్‌కు అమెరికా, బ్రిటన్‌తోపాటు పలు దేశాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తలను మరింత తీవ్రం చేయొద్దని .. ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని అమెరికా హెచ్చరించింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన ఆయుధాలు, సైనిక సహాయాననఇన కూడా అందించనున్నట్లు అమెరికా ఇప్పటికే పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి బ్యాచ్ మందుగుండు సామాగ్రి ఇజ్రాయెల్‌కు చేరుకుంది.

# విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం గురువారం నిర్ణయించింది. జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జడ్ భద్రతలో భాగంగా విదేశీ వ్యవహారాల మంత్రి రక్షణ కోసం 33 మంది సిఆర్పీఎఫ్ కమెండోలను నియమించింది. జైశంకర్ భద్రతను అప్‌గ్రేడ్ చేసినట్లు హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, అంతకుముందు మంత్రి జైశంకర్‌కు వై కేటగిరీ భద్రతను కల్పించింది.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని సిఎం

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమైక్య ఉద్యమానికి శ్రీకారం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో :** వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని అసమర్థపు ముఖ్యమంత్రి ఎపిలో కొనసాగుతున్నాడని, వేల కోట్లతో ఏర్పాటైన అమరావతి రాజధానిని ధ్వంసం చేసి మూడు రాజధానులకు మొగ్గు చూపుతున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డి సుప్రీం కోర్టు ఉత్తర్వులను దిక్కరించడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులతో కలిసి విలే కర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నిరంకుశ వైఖరితో ఎపి జరుగుతున్న అన్యా యాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బచావత్ ట్రిబ్యూ నల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎం సిల నీటిలో తెలంగాణకు 299, ఆంధ్రాకు 512 టీఎంసిల నీటిని కేటాయించారని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పు పెండింగ్‌లో ఉందని రామకృష్ణ గుర్తు చేశారు. విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం సహాయ రెండు తెలుగు రాష్ట్రాలు కలసి నీటి వాటా లపై నిర్ణయాలు చేసుకుని అందుకు విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఘాటుగా విమర్శించారు. గతంలో కర్ణాటకలో అప్పర్ భద్రా ప్రాజెక్టునిర్మాణం, నేడు కృష్ణాజలాల పున: పంపిణీ వ్యవహారంలో ఎపికి తీవ్ర అన్యాయం జరుగు తుంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నోరు మెదపకుండా ఉన్నాడని ఏకరువు పెట్టారు. కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి మండలి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు ఎపి సిఎం జగన్ ఢిల్లీలోనే ఉన్నాడని ఆయనతో ఏ మంత్రి మాట్లాడలేదని కనీసం సిఎం జగన్ కేంద్ర జల వనరులశాఖ మంత్రి షకావత్‌ను సైతం కలవక పోవడం దుర్మార్గమని తూర్పారబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాలకు రాయల సీమ, నెల్లూరు, ప్రకాశం, సాగర్‌ఆయకట్టు ప్రాంతా లకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందని నీటి కేటాయింపుఏల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 18న కడప జిల్లా కేంద్రంలో 12 జిల్లాల నాయకులను ఆహ్వానించి భారీగా సదస్సు ఏర్పాటు చేశామని, అదే విధంగా 14న తెలుగు దేశం పార్టీ విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవు తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఇంత జరుగుతున్నా ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి జీ హుజూర్ అంటూ సాగిల పడుతు న్నాడని విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని, ఏపికి ప్రత్యేక హోదా కల్పించడం లేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ తరలిస్తున్నా సిఎం జగన్ ఏమీ మాట్లాడటం లేదని దుమ్మెత్తి పోశారు. ప్రస్తుతం బజిఎపి ప్రభుత్వం ఎపికి రావాల్సిన సాగు తాగునీటికి అడ్డు తగులుతున్నారని ఈ అన్యాయాన్ని సహించమని రామకృష్ణ స్పష్టం చేశారు. కేంద్రంపై పెద్ద ఎత్తున సమైక్య ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సులో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రయాణం

### బాబుతోనే నేను కార్యక్రమంలో భాగంగాప్రయాణికులను కలిసిన సునీత



**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత అన్నివర్గాల వారిని కలుస్తున్నారు. గ్రామ గ్రామానికి వెళ్లడమే కాకుండా వినూత్నంగా ముందుకెళ్తు న్నారు. ఇందులో గురువారం ఆర్టిసి బస్సులో ప్రయాణం చేస్తూ ప్రయాణికులకు చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. కనగానపల్లి మండలం గుదివాండ్లపల్లి నుంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్గ మధ్యంలో రైతులు, కూలీలను కలుస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు మీద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆ మార్గంలో ఆర్టిసి బస్సురాగా ఆమె బస్సు ఆపి ప్రయాణికులతోపాటు కొంత దూరం ప్రయాణించారు. వారి సమస్యలు తెలుసుకోవ డంతోపాటు చంద్రబాబు అక్రమ అరెస్టును వారికి వివరించారు. ఇందుకు సంబంధించి కరపత్రాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి అవినీతి చేయకపోయినా, అక్రమంగా జైలుకు పంపారన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేశారో.. సిఎం జగన్‌రెడ్డి ఏం చేశారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని సునీత అన్నారు. రానున్న రోజుల్లో దీనికి ప్రజలే బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

## రైల్వేలో పటిష్టమైన నిఘా వ్యవస్థ

### ప్రయాణికుల రక్షణకై ప్రత్యేక చర్యలు: రైల్వే ఐజి



మీడియాతో మాట్లాడుతున్న రైల్వే ఐజీ అరోమా సింగ్ ఠాగూర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ప్రయాణికుల, రైల్వే ఆస్తుల పరిరక్షణకై రైల్వే శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం జోనల్ ఐజీ, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ తె లిపారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం గుంతకల్లు డివిజన్‌కు విచ్చేసిన ఆమె గురువారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో డిఎస్‌సి టి.మురళీ కృష్ణ, ఎఎస్‌సిబి ఎన్. మిశ్రాలతో కలిసి మీడి యాతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నేరాల నివారణకై జిఆర్‌పి, స్థానిక పోలీసులతోపాటు ప్రయాణికులకు పటిష్టమైన రక్షణ చర్యలను తీసు కుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో 25 శాతం మేర ఆర్‌పిఎఫ్ మహిళా సిబ్బంది పని చేస్తున్నారని వారి సౌకర్యార్థం ధర్మవరం, రాయచూరు, గుంతక ల్లులలో ప్రత్యేకంగా బారెక్స్‌లతోపాటు తిరుపతి సబ్ డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. డివిజన్‌లో కొంత మేరకు ఖాళీల సమస్య ఉన్నప్పటికీ, ప్రయాణికులకు రక్షణా కల్పించడంలో అది పెద్ద సమస్య కాదన్నారు. అంతకు ముందు ఆమె రైల్వే రక్షక దళం సమర్పించిన కవాతు స్వీకరించి, అనంతరం తన అధికారులతో కలిసి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌ను రైల్వే ఎస్పీ చౌడేశ్వరిలను గౌరవ పూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని వివిధ సర్కిల్స్‌లో పనితీరుపై క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఐపిఎఫ్‌లు బెనయ్య, మధుసూధన్ గౌడ్, ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, రవిశంకర్‌రావు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ సేవలు అసాధారణం



గురువారం విజయవాడలో సమాచారశాఖ పత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఅండ్‌పీఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

### సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకొనడానికి చేయూత

### ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ అందిస్తున్న సేవలు అపూర్వం, అనితర సాధ్యమని ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం గురించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వెళ్లడంతో మీడియా అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. విజయవాడ గోపాల్‌రెడ్డిలోని ప్రభుత్వ అతిథి గృహ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాచార, పౌరసంబం ధాల కార్యనిర్వాహక విభాగం, మీడియా సమావేశ మందిరాన్ని గురువారం ఐ అండ్ పిఆర్ రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌లతో కలిసి లాంఛనంగా ప్రారం భించారు. సమాచారశాఖ సేవల పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చి 35 సంక్షేమ పథకాలను సమాచార, పౌరసంబంధాల శాఖ అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో గురుతర పాత్రను నిర్వహి స్తుందన్నారు.ఇందులో మీడియా తమకు మంచి చేయూతను ఇస్తుందన్నారు. సమాచార శాఖకు, మీడియాకు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు ఇస్తున్న చేయూత అభినందనీయమన్నారు.రానున్న ఎన్నికల దృష్ట్యా మీడియాకు పూర్తిస్థాయి సహకారాన్ని అందించేదిశలో పూర్తి స్థాయి సాంకేతిక, సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచామన్నారు. సమా వేశ మందిరం మీడియాకు అన్ని విధాలుగా సహక రిస్తుందన్నారు.విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీని అందించే విషయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తీసుకున్న చొరవ ప్రశంసనీయ మన్నారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రజా అభ్యున్నతి కార్యక్రమాల అమలులో సమా చార శాఖ అందిస్తున్న సేవలు ప్రశంసనీయ మన్నారు. ఎప్పటికప్పుడు మీడియాకు రాష్ట్రీయ, జాతీయ,అంతర్జాతీయ సమాచారాన్ని, ఫోటోలను వీడియో క్లిపింగ్స్‌ను అందించడంలో సమాచార శాఖ పనితీరు అనిర్వచనీయమన్నారు.అందుకే సమాచారశాఖకు,మీడియాకు ఉపకరించే రీతిలో భవన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఐఅండ్‌పీఆర్ జాయింట్ డైరెక్టర్లు పి,కిరణ్ కుమార్, కస్తూరిబాయి, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో జయచంద్ర గాంధీ,జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ అధికారిణి బి.సుమిత్రదేవి,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్,సమాచారశాఖ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న వారికి అండగా జగన్

### శాసనమండలి విప్, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



**గూడూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు గౌరవం కలిగించే మహోన్నత వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని శాసన మండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. శాసన మండలి విప్‌గా ఎన్నికైన అనంతరం గూడూరు పట్టణానికి వచ్చిన మేరిగ మురళీధర్‌కు వైఎస్సార్సీ శ్రేణులు ఘన స్వాగతం పలికి గూడూరు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు మురళీధర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైఎస్సార్సీ నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక సంయుక్త నగర్‌లో సమావేశం నిర్వహించారు. నియోజవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైఎస్సార్సీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ తాను వైఎస్సార్సీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లానని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసన మండలి విప్‌గా నియమించి నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర మాజీ సిఎం రాహుకేతుదోష నివారణ పూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేసుకుంటున్న మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

**శ్రీకాళహస్తి,అక్టోబరు 12 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను గురువారం రాహుకాల సమయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన అనుచరులతో జరిపించు కున్నారు.ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో భారీ స్వాగత ఏర్పాటు చేసారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు సారథ్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఇఓ ఆదేశాలతో ఎఇఓలు సతీష్‌మాలిక్, ధనపాల్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.ఆయనకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.వేద పండితులు బాలసుబ్రమణ్యం,హేమంత శర్మ,సంఘమేశ్వరశాస్త్రి,రాకేష్‌శర్మ ప్రభాకర్ శర్మలు పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**కాటేజీల ఏర్పాటుకు సహకరించండి:**

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనం కోసం వచ్చిన ఫడ్నవీస్‌ను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి ఆలయాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి మహారాష్ట్ర నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని కాబట్టి ఇక్కడ దేవస్థానం లోబావిలో కాటేజీల పథకాన్ని రూపొందించిందని తిరుమల తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధి కోసం పాటు పడుతుందని వివరించారు.

మహాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ కాటేజీలను నిర్మాణానికి సహకరించాలని కోరారు. పర్యాటక శాఖలో శ్రీకాళహస్తికి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.కాటేజీల నిర్మాణానికి సంబంధించి దేవస్థానం స్థలం కేటాయిస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉపముఖ్యమంత్రికి విన్నవించారు.ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను ప్రభుత్వంలో చర్చించి ఆమోదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు రమాప్రభ, పాండు,జూలుగంటి సుబ్బారావు, కొండూరు నరసింహులు, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు ప్రత్యేక పూజలు హోమాలు

### సాయిబాబాకు అభిషేకాలు

### ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు.గురువారం జరిగిన ప్రత్యేక అభిషేకాల సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు.ఆయనతో పాటు ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. గురువారం ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేప ధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురు వారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెల సిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయ మానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



సాయిబాబా ఆలయంలో షిరిడిసాయికి విశేషాలంకరణ దృశ్యం



## రెండు కేసుల్లో 25 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### 21 ఎర్రచందనం దుంగలు, లారీ, రెండు టూవీలర్లు, గొడ్డళ్లు స్వాధీనం

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు, అన్నమయ్య జిల్లాలో 21 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని 25 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేసారు. వారి నుంచి ఒకలారీ, రెండు ద్విచక్రవాహనాలు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబుల ఆధ్వర్యంలో కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐలు నరేష్, ఆలీబాషా టీములు రాబడిన సమాచారం మేరకు కర్నూలు జిల్లా వైపు కూంబింగ్ చేపట్టారు. చాగలమర్రి దగ్గర ఇరమడక వైపు వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 20 మంది స్మగ్లర్లు కని పించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారిం చగా వీరు సిరసెల్ల రిజర్వు ఫారెస్టు నందు డంప్ చేసిన 11 ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. 22 మంది నిందితులను అరెస్టు చేసారు. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీ వులుకు చెందిన ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ నుంచి రాజంపేట చిట్వేల్ రేంజ్ రెడ్డి వారిపల్లి వైపు కూంబింగ్ చేపట్టారు. పెద్దకోన వంక వద్ద కొందరు వ్యక్తులు రెండు మోటారు సైకిళ్ల పక్కన పెట్టి అనుమానా స్పదంగా కనిపించారు. వీరి టాస్క్‌ఫోర్సు అధికారు లను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, వారిలో ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 10 ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు కేసులను సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీలు తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుంగలు సుమారు టన్నుకు పైగా ఉండగా, రూ. 60 లక్షలు ఉండవచ్చునని అంచనా వేశారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డిఐజీ సెంథిల్ కుమార్ రివార్డులను ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆర్ఐ సురేష్, కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన మహిళలు, కొమరవోలు వాసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 12, ప్రభాతవార్త:** టిడిపీ అధినేత నారా చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిసి సంఘీ భావం తెలిపేందుకు మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజక వర్గాలతో పాటు భువనేశ్వరి దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కొమరవోలు గ్రామస్థులు గురువారం రాజమహేంద్రవరంలో ఆమెను కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో తాము ఎంతో మనోవేదనకు గురయ్యా మని చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొ చ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయన్నారు. నిత్యం రాష్ట్రం కోసం శ్రమించే చంద్రబాబును జైలులో పెట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ తమకు అండగా నిలుస్తున్న ప్రతీఒక్కరికీ రుణపడి ఉంటామ న్నారు. త్వరలోనే చంద్రబాబు విడుదలై మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వస్తారని భువనేశ్వరి అన్నారు.

**భువనేశ్వరిని కలిసిన పార్టీ సీనియర్ నేతలు..**

నారా భువనేశ్వరిని పలువురు టిడిపి సీనియర్ నేతలు గురువారం కలిశారు. మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కెఎస్ జవహర్ భువనేశ్వరిని కలిశారు. చంద్రబాబు అరెస్టుపై పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలు ఆమెకు వివరించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతో పాటు అభివృద్ధి

## డిసెంబర్ నాటికి టిడ్కో ఇండ్ల పంపిణీ

### ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు తీస్తోందని, డిసెంబర్ నాటికి టిడ్కో ఇండ్ల పంపిణీ పూర్తిచేస్తామని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పూర్తయిన రోడ్డును ప్రారంభించారు. తెలంగాణాలోని చెర్వుమాధవరం ట్యాంక్ వద్దకు వెళ్ళి సాగునీటి సమస్య పరిష్కారంపై మెరుపువేగంతో పర్యటించిన విప్ ఉదయభాను అనంతరం పెనుగంచిప్రోలు మండల పరిధిలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రజలకు తమ ప్రభుత్వంచేసిన మేళ్ళను వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నుండి బలుసుపాడు గ్రామానికి పోవు మార్గంలోగల టిడ్కో ఇండ్లను పరిశీలించి ఇక్కడ మౌళిక సదుపాయాలను కల్పించి డిసెంబర్ చివరి వారం నాటికి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం భూ యజమానులకు, ఎల్ అండ్ టి సంస్థకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయటం వలన జాప్యం వాటిల్లిందని, బకాయిలను పూర్తిగా చెల్లించి, మూడు దశల్లో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే డిసెంబర్‌లో లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. పట్టణంలోన చిల్లకల్లు రోడ్డులో కృష్ణానగర్ ప్రాంతానికి రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన 300 మీటర్ల సిమెంట్ రోడ్డును ఆయన గురువారం ప్రారంభించారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణాలోని చెరువుమాధవరం బ్యాంక్ వద్దకు వెళ్ళి అక్కడి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి నందిగామ బ్రాంచి కెనాల్‌కు ట్యాంక్ నుండి నీటిని విడుదల చెయ్యాలని కోరటం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో నందిగామబ్రాంచి కెనాల్‌కు సాగునీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఆటోనగర్‌లో జాతీయ రహదారిపై కోటి రూపాయల నిధులతో చేపట్టిన నూతన ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్ పనులను పరిశీలించారు. ఇక్కడ ఎలక్ట్రికల్ బస్సులకు ఛార్జింగ్ పాయింట్ కూడా ఏర్పాటు జరుగుతుందన్నారు. కాగా జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజనం శిబిరంలో అన్నదానం గురువారానికి 72 రోజులకు చేరుకోగా 930 మంది పేదల ఆకలిని తీర్చారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, శ్రీదుర్గమ్మ ఆలయ ధర్మకర్త నంబూరి రవి, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వూట్ల నాగేశ్వర రావు, కఠారి హరిబాబు, కన్నమాల శామ్యూల్, బాజీ తదితర కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట వద్ద నిర్మిస్తున్న హైవే-ఆర్టీసి బస్టాండ్ పనులు పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను



# పాతకోట నివాసి నూనెపల్లి హరినాథ్

## హైకోర్టున్యాయమూర్తిగా సిఫార్సు

**పగిడ్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్త** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పోస్టులకు న్యాయవాదుల పేర్లను కేంద్రానికి సిఫార్సుచూస్తూ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డీవై.చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల కొలి జియం సిఫార్సుచేసిన వారిలో హైకోర్టులో డిప్యూటీ సోలిసిటర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వ హిస్తున్న నూనెపల్లి హరినాథ్‌తోపాటు మరో ముగ్గురు ఉన్నారు. అందులో ప్రథముడు ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన నూనెపల్లి హరినాథ్‌ను హైకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సుచేసినట్లు సమాచారం తెలియడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాతకోట గ్రామానికి చెందిన క్రిష్ణవేణి, బాలవెంకటరెడ్డి దంపతులకు నూనెపల్లి హరినాథ్ 1972లో జన్మించారు. 1987లో 10 తరగతి హైదరాబాద్‌లో పూర్తిచేశారు. 1989లో ఇంటర్ , 1994లో ఏలూరు సిఆర్‌రెడ్డి న్యాయకళాశాల నుంచి న్యాయవాదిపట్టాపొందారు. సీనియర్ న్యాయవాది రవివద్ద న్యాయవాదిగా వృత్తి ప్రారం బించారు. అనంతరం 2000లో స్వతంత్రంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు.

# శరన్నవరాత్రులకు విశాఖ శారదా పీఠానికి ఆహ్వానం

## రాష్ట్ర ప్రముఖులకు ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 15 నుండి జరిగే శరన్నవరాత్రులకు విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని దేవస్థానం నూతన ఈవో కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు'లు ఆహ్వానం పలికారు. గురువారం ఈవో చైర్మన్‌లు విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందంద్ర స్వామీజి వార్లకు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, దేవదాయ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికల్ వలెవన్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్'లకు శరన్నవరాత్రి ఉత్సవాల విచ్చేవలసినదిగా ఆహ్వానించారు.

**- హుండీలు లెక్కింపు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 6వ అంతస్తులో ఆలయ ఈవో కెఎస్ రామారావు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, దేవదాయ శాఖ అధికారులు, ఎస్‌పిఎఫ్, 1టౌన్ పోలీసు సిబ్బంది, బ్యాంకు అధికారుల సమక్షములో జరిగిన హుండీల లెక్కింపులో 16 రోజులకు గాను రూ.2,30,88,508/-లు కానుకలు సమకూరాయి. వీటిలో 671గ్రాములు బంగారం రూపకముగా, 5కేజీల 615 గ్రాములు వెండి రూపకముగా, యుఎస్ఏ డాలర్లు-1431, కెనడా-55 డాలర్లు, ఆస్ట్రేలియా-5 డాలర్లు, సింగపూర్-57 డాలర్లు, ఇంగ్లాండ్-5పౌండ్లు, మలేషియా-1రింగెట్, ఒమాన్-0.5 రియాల్, ఖతార్-23దిర్హమ్స్, యుఏఈ-135 దిర్హమ్స్, కువైట్-17.5 దినార్లు, ఈ హుండీ ద్వారా రూ.80,103/-లు కానుకల రూపములో సమర్పించు కున్నారు.

**- దుర్గమ్మకు 35.9 గ్రాముల**



విశాఖ శారద పీఠాధిపతికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న చైర్మన్

**బంగారు ఎనామిల్ హారం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు అలంకారం నిమిత్తం 35.9 గ్రాముల బంగారు ఎనామిల్ హారాన్ని ఆలయాధికారులకు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయాధికారులు ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# చంద్రబాబును అరెస్ట్ చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నారు

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మండలం కె అగ్రహారంలో బాబుతో నేను సైతం కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఏ నేరానికి పాల్పడని చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు బనాయించి, అరెస్ట్ చేయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిఎం జగన్మోహనరెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పేందుకే తాము బాబుతో నేను సైతం కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేపట్టామని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని కౌతావారి అగ్రహారం, పట్టణంలోని 17వ వార్డు కాగితాల బజార్‌లో గురువారం జరిగిన బాబుతో నేను సైతం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్థత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. ఐటి కంపెనీలు మొత్తం వైజాగ్, అమరావతి, తిరుపతి మూడు ప్రాంతాల్లో విస్తారంగా చంద్రబాబు ఆధ్వర్యంలో వస్తాయని, నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరన్నారు.

కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు కొఠారు సత్యనారాయణప్రసాదు, కట్టా వెంకట నరసింహారావు, గుండ్ల కృష్ణారావు, భరతం లక్ష్మి, అనుమాల వేదాద్రి, సిహెచ్ హుస్సేన్, కె గంగరాజు, ఆర్ రవి, ఏ అయ్యప్ప, కె సురేష్, షేక్ నాగుల్‌మీరా, ఇజ్జగాని బాలసైదా, ఆవుల సాయి, బొడ్డు జయగౌడ్, ఆవుల నాని, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా రాజగోపాల్ ఏర్పాటుచేసి కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్ గురువారానికి 465 రోజులకు చేరుకుంది.

# వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## వృద్ధులు, దివ్యాంగులు చంటి పిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దు

**తిరుపతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుమల శ్రీ వారి ఆలయంలో అక్టోబరు 15 నుండి 23వ తేది వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబరు 19న జరుగుతున్న గరుడ వాహన సేవ దర్శనాన్ని ఎక్కువ మంది భక్తులకు కల్పించాలనే ఉద్దేశంతో రాత్రి 7 గంటలకు బదులుగా సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభించాలని టిటిడి నిర్ణయించింది. అదే విధంగా ఎక్కువ మంది సామాన్య భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు ముందురోజు నుండే గ్యాలరీలో నిరీక్షిస్తుంటారు. వారి సౌలభ్యం మేరకు టిటిడి ఈ నిర్ణయం తీసుకుంది. ఆగమశాస్త్రం ప్రకారం సూర్యాస్తమయం తరువాతే రాత్రి వాహనసేవ నిర్వహిస్తారు. కాగా అక్టోబర్ 19న సాయంత్రం 6.15 గంటలకు సూర్యాస్తమయం అవుతుంది. ఆ తరువాత సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుంది. గతంలో రాత్రి 9 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుండగా, ఆ సమయాన్ని రాత్రి 7 గంటలకు మార్చారు ప్రస్తుతం ఆగమ సలహామండలి నిర్ణయం మేరకు గరుడసేవ సమయాన్ని అరగంట ముందుకు మార్చడం జరిగింది. కాగా బ్రహ్మోత్సవాల్లో ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. ముందస్తు ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు నిర్దేశిత వాహనసేవకు అనుమతిస్తారు. అక్టోబరు 14న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టిటిడి రద్దు చేసింది.



గరుడు వాహనం పై శ్రీ వారు (ఫైల్ ఫోటో)

# ఆయనకు పిచ్చి ముదిరిందని స్పష్టమవుతోంది: లోకేష్ కామెంట్

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లుగా దోచుకోవటం, దాచుకోవటం, దాడులు చేయటం తప్పించి చేసిన అభివృద్ధి శూన్య మని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యనించారు.. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు.. సిఎంగా చేసిన మంచి పని ఒక్కటీ లేదన్నారు. సైకో అయిన జగన్‌కి అధికారమదం ఎక్కిందన్నారు.. ఫ్రస్టేషన్ పీక్స్ చేరి పిచ్చిగా మాట్లాడుతున్నారని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లపై జగన్ ప్రేలాపనలు చూస్తుంటే పిచ్చి ముదిరిందని స్పష్టం అవుతోందన్నారు.

# 14 నుండి 23 వరకు శ్రీ వేదాంత దేశికర్ సాలకట్ల ఉత్సవం

**తిరుమల, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుపతిలోని గోవిందరాజస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న వేదాంత దేశికర్ ఆలయంలో అక్టోబర్ 14 నుండి 23వ తేది వరకు సాలకట్ల ఉత్సవం జరుగనుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఘంటా స్వరూపులు వేదాంతదేశికర్, వీరి జయంతిని పురస్కరించుకుని ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఉత్సవాల చివరి రోజైన అక్టోబరు 23న శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి వారు శ్రీ వేదాంత దేశికర్ ఆలయానికి వేంచేపు చేస్తారు. అక్కడ శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వారి ఆలయం నుంచి అప్పా పడిని ఊరేగింపుగా తెచ్చి శ్రీ వేదాంత దేశికర్ వారికి సమర్పిస్తారు. ఈ ఉత్సవం కారణంగా గోవిందరాజస్వామి వారి ఆలయంలో ఊంజల్ సేవను టిటిడి రద్దు చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారు జన్మించిన భాద్రపద మాసం శ్రవణ నక్షత్రంలోనే వేదాంత దేశికర్ సుమారు 750 సంవత్సరాల క్రితం కాంచీపురంలోని తూప్పుల్ అగ్రహారంలో పుట్టారు. ఈయన స్వామి వారిని కీర్తిస్తూ దయా శతకం అనే స్తోత్రం రచించారు. శ్రీవారి సుప్రభాతం రచించిన ప్రతివాద భయంకర అణ్ణన్‌కు వేదాంత దేశికర్ గురువర్యులు అని తెలిపారు.

# రిలేనిరాహారదీక్షలు, ఇంటింటి ప్రచారం, ప్రజావేదికలు

## - చంద్రబాబు అరెస్టుపై కొనసాగిన పార్టీశ్రేణుల ఆందోళన



**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల నిరసనలు 30వ రోజు కొనసాగాయి.. రిలే నిరాహార దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలతోపాటు యూనిట్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని, స్కిల్‌డెవలప్‌మెంట్ , ఇన్నర్‌రింగ్‌రోడ్, ఫైబర్ నెట్ అంశాల్లో ఏం జరిగిందన్న విషయం వివరించారు.. అనంతరం ప్రజావేదికలు నిర్వహించారు.. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రిలేనిరాహార దీక్ష శిబిరం వద్ద తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల ఆధ్వర్యంలో చంద్రబాబు కోసం తొమ్మిదిరోజుల నవగ్రహశాంతి హోమం ఉదయం 5 గంటలకు ప్రారంభించి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని చంద్రబాబు నక్షత్ర, గోత్ర నామాలు, రోహిణి నక్షత్రం, పునగనీల గోత్రంతో శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయా నిరసన కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పట్టణ, గ్రామ పార్టీ నాయకులు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# దొంగదారిలో రాజధాని తరలింపు

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త** మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవిపి కాలనీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిని దొంగదారిలో తరలించేందుకు ఉత్తరాంధ్రరాంధ్ర వెనుకబాటు పేరుతో చీకటి జీవో విడుదల .... ఉత్తరాంధ్ర వెనుకబాటు నాలుగున్నదరేళ్లకు గుర్తుకొచ్చిందా ఇంత కాలం ఆయన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేసింది శూన్యం విశాఖకు రాజధాని తరలిస్తామన్న ప్రకటన తప్ప... హైకోర్టు తీర్పు అడ్డంకిగా మారండంతో దొడ్డిదారిని రాజధాని తరలిస్తున్నారు. ఇక అమరావతిలో మిగిలేది కేవలం సాధారణ ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వ రికార్టుల్లో అమరావతే రాజధాని...వాస్తవంలో విశాఖ రాజధాని అన్నమాట! రుషికొండ పై పర్యాటక శాఖకు చెందిన దృడంగా ఉన్న రీసార్టు ను కొల్లగొట్టి ఏపీటీడీసీ 65ఎకరాల్లో విదేశీ స్వదేశీ పర్యాటక కులను ఆకట్టుకునేలా సమీకృత పర్యాటక సముదాయం నిర్మిస్తున్నట్లు ప్రకటించి నమ్మబలికించారు. ఆరోగ్యం, విద్య, నీటిపారుదల రావాణా అనుసంధానత వంటి అనేక రంగాల్లో ఉత్తరాంధ్ర ఎంతో వెనుకబడి ఉందనే ఒంకతో జీవో తెచ్చారు. అప్పటి ఒక మంత్రి మో విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 7స్టార్ హోటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మరొక మంత్రిమో రుషికొండ పై భవనాలు కట్ట కూడదా? అక్కడ సీ ఎం ఉండకూడదా? అంటారు మరొక మంత్రేమో ఈ నిర్మాణాలు ప్రభుత్వ అవసరాల కోసమే అ ంటూ స్పందించారు. తర్వాత వైకాపీ అధికారిక ట్విటర్లో సీఎం క్యాంపు కారా ్యలయంగా రుషికొండ అంటూ వెబ్సైట్లో ఫోటోలతో ట్వీట్ చేశారు... ఇది వైరల్ కావడంతో మరుసటి రోజు వాటిని తొలగించారు. రిసార్ట్స్ పేరిట రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం కోసం సుమారు రూ. 270 కోట్ల భారీ ఖర్చుతో విలాసవంతమైన భవనాన్ని శరవేగంతో నిర్మించారు రిసార్టు పనులు కోసం రెండు దశల్లో మొత్తం రూ. 168.47కోట్లు లాండ్ స్కేపింగ్ కాంపౌండ్ వాల్ లైటింగ్ కు రూ. 8.58కోట్లు రోడ్ల కాల్వలు పార్కింగ్ సౌకర్యాలు కోసం రూ. 16.40కోట్లు నీటి సరఫరా విద్యుత్ మురగునీటి, సంబంధిత పనులకు రూ. 29.80కోట్లు ఇంటీరియల్ నిర్మాణాల ఆకృతుల కోసం రూ. 19కోట్లు, ఏపీ గ్రీనింగ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 10ఎకరాల్లో లాండ్ స్కాపింగ కోసం 4.20కోట్లు, కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు రూ. 7కోట్లు , 10కి.మీ పైగా భూగర్భ కేబుల్ ఏర్పాటుకు రూ. 14.73కోట్లు ఇంత ఖర్చు చేసి ముఖ్యమంత్రి విలస భవనం కట్టుకుని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోగొట్టుడం అంటే ఇదేనా? సీఎం కుటుంబానికి అత్యంత సన్నిహితులైన అర్కిటెక చ్చర్లతో భవన నిర్మాణాలకు సంబంధించిన ఇంటీరియర్ డిజైన్ వరకు అన్ని పనులు చేయిస్తున్నారు. ఇందుకు ఏకంగా రూ. 19కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటి వరకు రుషికొండలో ఏం జరుగు తుందో ఎవ్వరికీ తెలియకుండా ఇనుప రేకులతో కంచె ఏర్పాటు చేసి గుట్టచప్పుడు కాకుండా నిర్మాణాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. తాజాగా కంచె ముసుగు తొలగించి ప్రవేశద్వారం, ప్రహరీ నిర్మాణాల పనులు బహాటంగానే చేపడుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలి ఉన్నతాధికారులు కూడా అందుబాటోలో ఉండాల నీ జీవోలో తెలిపారు. ప్రాజెక్టు పేరుతో అనుమతులు తీసికుని అతి రహస్యంగా అక్రమంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించారన్నారు.

# మా నేత స్కిల్ కేసులో అవినీతికి పాల్పడలేదని నిరూపిస్తా

## మీరు నిరూపించగలరా

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** మా నాయకుడు స్కిల్ కేసులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తాను నిరూపిస్తానని, చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎవరైనా నిరూపించగలరా? అని సజ్జల విసిరిన సవాల్‌ను తాను నిరభ్యంతరంగా స్వీకరిస్తున్నానని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. గురవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును ఎత్తేసిన సంగతి నాకు తెలియదు.. నేను లండన్‌లోఉన్నానని జగన్ చెప్పటం పెద్ద అబద్ధం అని అన్నారు.. ఆరోజు లండన్ నుంచి డిఐజి రఘురామిరెడ్డి, సిఐడి చీఫ్ సంజయ్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జలతో వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్ మాట్టాడింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ రకంగా చంద్రబాబును అరెస్టు చేస్తే, జగన్ 43 వేల కోట్ల దోపిడీని వైఎస్ సహకరించినందుకు ఆయనకు ఎంతకాలం శిక్ష పడాలని అన్నారు. సజ్జల విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని, టైమ్, డేట్, ప్లేస్ మీరు చెప్పినా సరే, మమ్మల్ని చెప్పమన్నా సరే నేను సిద్ధం అన్నారు. చర్చక నాతోపాటు పట్టాభి వస్తారని, మీరు ఎంతమందినైనా తెచ్చుకోండి మాకెలాంటి అభ్యంతరం లేదన్నారు. న్యాయనిర్ణేతలుగా సీనియర్ పాత్రికేయులు, నిష్ణాతులైన అడ్వకేట్‌లను పెడదామన్నారు. మేం అధికారంలోకి వచా ్చక అవినీతి పనులను వదలమని, ప్రస్తుతం చంద్రబాబును ఉంచిన బ్యారెక్‌లోనే జగన్‌ను పెడతామని వర్ల రామయ్య హెచ్చరించారు.

# సిఎం కెసిఆర్ వల్లే ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ సాధ్యమైంది

## మిషన్ భగీరథ పథకంపై మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్‌ను అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని తీసుకుని వచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. దేశంలోన ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జాబితాను ది ఇండియన్ ఇండెక్స్ అనే సంస్థ ట్వీట్ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. దీనిపై మంత్రి కెటిఆర్ స్పందించారు. తెలంగాణ అగ్రస్థానంలో ఉండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రీ ట్వీట్ చేశారు. విజన్ ఉన్న కెసిఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం కారణంగానే ఇది సాధ్య మైంద ్నారు. ఈ పథకం తెలంగాణలో విజయవంతమైతే తరువాతే కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ జల్ పథకాన్ని తీసుకుని వస్తున్నాయని, ఈ రోజు తెలం గాణ ఏదిచేస్తే మిగిలినరాష్ట్రాలు అనుసరిస్తున్నాయని మంత్రి కెటిఆర్ వెల్లడించారు.

# డిఎస్సీ పరీక్షలు వాయిదా?

**తెలంగాణ, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థాని సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబర్‌లో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్‌సీ నిర్వహించనున్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను ఎలా నిర్వహించాలనే ఆలోచనలో పాఠశాల విద్య శాఖ ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాలని ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను టీఎస్‌పీఎస్‌సీ వాయిదా వేసి వచ్చే ఏడాది జనవరి 6, 7 తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను కూడా వాయిదా వేస్తారా? లేకపోతే యధావిధిగా నిర్వహిస్తారా? అనే సందేహంగా మారింది. వాస్తవంగా రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున అదే రోజు నిర్వహించాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షను తప్పకుండా వాయిదా వేయాల్సిందే.

## జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా

# నేడు మల్టీప్లెక్స్‌లో రూ.99కే సినిమా

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా మల్టీ ప్లెక్స్ థియోటర్లలో 99 రూపాయలకే సినిమా చూసే అవకాశం ప్రేక్షకులకు కలుగనుంది. ఈ నెల 13వ తేదీన జాతీయ సినిమా దనోత్సవం కావడంతో ఈ ఒక్క రోజునే మల్టీ ప్లెక్స్ థియోటర్లలో కేవలం 99 రూపాయలకే టికెట్లను బుక్ చేసుకోవచ్చని మల్టీ ప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గురువారం వెల్లడించింది. అయితే ఈ ఆఫర్ కేవలం ఎంపిక చేసిన నగరాలు, థియోటర్లలో మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ ఆఫర్ దాదాపు 4 వేల కంటే ఎక్కువ స్క్రీన్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇప్పటికే విడుదలైన సినిమాలతో పాటు, ఈ నెల 13వ తేదీన రిలీజయ్యే సినిమాలకు కూడా ఈ 99 రూపాయల ఆఫర్ వర్తించనుంది.

ఇక ఈ ఆఫర్ పీవీఆర్, ఐనాక్స్, సినీ పోలీస్, మిరాజ్, సిటీప్రైడ్, ఏషియన్, ముక్తా ఏ2, మూవీ టైమ్, వేవ్, ఎం2కే, డిలైట్ వంటి ప్రముఖ థియోటర్లలో అందుబాటులో ఉండనుంది. ఇక మరో నిబంధన ఏమిటంటే కేవలం ఆన్ లైన్‌లో టికెట్లను బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనుంది.

# నయనతార 'గాడ్' సెన్సార్ కంప్లీట్

తనీ ఒరువన్ వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత జయం రవి., నయనతార హీరోహీరోయిన్లుగా నటించిన క్రైమ్‌థ్రిల్లర్ గాడ్.. ఐ.అహ్మద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రానికి సుదన్ సుందరం, జి.జయరామ్, సిహెచ్ సతీష్ కుమార్ నిర్మాతలు. తమిళంలో ఘన విజయం సాదించిన ఈ చిత్రం అక్టోబర్ 13న తెలుగులో విడుదల కానుంది.. ఈసినిమా సెన్సార్ పూర్తిచేసు కుంది.. విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలకు ప్రేక్షకుల్లో



ఎపుడూ ఓ ఆదరణ ఉంటుందన్నారు. ఆ కోవలో తమిళంలో విడుదలైన మంచి చిత్రానిన తెలుగులో గాడ్ అనే పేరుతో విడుదల చేస్తున్నామన్నారు. సినిమా సెన్సార్ పూర్తి చేసుకుందని తెలిపారు. హిట్ పెయిర్‌గా పేరు తెచ్చుకున్న జయం రవి, నయనతార ఇందులోమళ్లీ జతకట్టారని తెలిపారు. అక్టోబర్ 13న రిలీజ్ అవుతున్న ఈసినిమా ఆసాంతం ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.

# 'కన్నప్ప'లో సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్

డైనమిక్ స్టార్ విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప రోజురోజుకూ స్థాయిని పెంచుకుంటూపోతోంది. కన్నప్ప నుంచి వస్తున అప్‌డేట్స్‌తో పాన్‌ఇండియా వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.. కన్నప్పచిత్రం మీద ఇపుడు దేశవ్యాప్తంగా దృష్టిపడింది.. రెబల స్టార్ ప్రభాస్, మలయాళం సూపర్‌స్టార్ మోహన్‌లాల్



కన్నప్ప సినిమాలో భాగస్వామి అయ్యారు.. ముఖ్యపాత్రలను పోషిస్తు న్నారు. తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్ కుమార్ ఈచిత్రం జర్నీలోకి వచ్చారనే వార్తలు చక్కర్లు కొడుతు న్నాయి.. మరో ముఖ్యపాత్రలో శివరాజ్ కుమార్ కన్పించ బోతున్నారని వార్తలు వైరల్ అవుతు న్నాయి.. శివరాజ్‌కుమార్ పాత్రకు సంబంధించిన అప్‌డేట్ త్వరలోనే అధికారికంగా రానుందని తెలిసింది.. ఇలా ప్రతి ఇండస్ట్రీలోని సూపర్‌స్టార్ కన్నప్పలో భాగస్వామి అవుతుండటంతో అందరి ఫోకస్ ఈమూవీపైనే పడింది.. బుల్లితెరపై మహాభారతం సీరియల్ తీసిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ కన్నప్ప తెరకెక్కిస్తు న్నారు.. శివ భక్తుడైన కన్నప్ప కథను ఆధారంగా తీసుకుని చేస్తున్న ఈ మూవీలో కన్నప్పగా విష్ణు కన్పించబోతున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ వంటివారు రచనా సహకారం చేశారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' థర్డ్ సింగిల్....

మాస్ మహారాజా రవితేజ తన తొలి పాన్‌ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. వంశీ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్స్ అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్



ప్రతిష్టాత్మకంగా భారీస్థాయిలో నిర్మించారు. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచిస్పందన వచ్చింది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు. ఈచిత్రంలో రెండు పాటలు చార్ట్‌బస్టర్లుగా అలరిస్తు న్నాయి.. తాజాగా గురువారం మేకర్స్ థర్డ్ సింగిల్‌ను విడుదల చేశారు.. ఇచ్చేసుకుం టాలే.. పాటను విడదలు చేశారు. బ్యూటిఫుల్ రొమాంటిక్ మెలోడీగా ఈపాటను కంపోజ్ చేశారు. భాస్కరభట్ల రవికుమార్ సాహిత్యం అందించారు.. హీరోయిన్ మనసులోని ప్రేమను చాలా అందంగా ఆవిష్కరించింది.. సింధూర మెస్మరైజ్ వాయిస్‌తో ఆకట్టు కున్నారు.. ఈ పాటలో రవితేజ, గాయత్రి భరద్వాజ్‌ల కెమిస్ట్రీ వండర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి.. నూపుర్ సనన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో రేణుదేశాయ్, అనుపమ్‌ఖేర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. దసరా సందర్భంఆ అక్టోబర్ 19న అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో విడుదల కానుంది.



# 'విక్టరీ' వెంకటేష్ 'సైంధవ్' టీజర్ డేట్

విక్టరీ వెంకటేష్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ సైంధవ్. ఇటీవల మేకర్స్ అనౌన్స్ చేసినట్టుగా జనవరి 13న సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈచిత్రం షూటింగ్ పార్ట్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రం టీజర్‌ను అక్టోబర్ 16న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా , బేబీ సారా, జయప్రకాష్‌తో కూడిన భారీ తారాగణంతో ఈచిత్రం రాబోతోంది.. గతంలో విడుదలైన గ్లింప్స్ అన్ని ప్రధాన పాత్రలను పరిచేసింది.. టీజర్ ప్రేక్షకులకు సైంధవ్ వరల్డ్ గురించి ఇన్‌సైట్ ఇవ్వనుంది.. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

**శివ కంఠమనేని హీరోగా నటించిన చిత్రం మధురపూడి గ్రామం అనేనేను... కళ్యాణ్‌రామ్ కత్తి ఫేం మల్లి దర్శకత్వం వహించారు.. క్యాథలిన్ గౌడ హీరోయిన్‌గా నటించింది.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ముప్పా వెంకయ్యచౌదరి సారథ్యంలో టి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కెఎస్ శంకర్‌రావు, ఆర్.వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. ఈనేపథ్యంలో హీరో శివ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నేను హీరోగా నటించిన అక్కడొకడుంటాడు.. చిత్రం బి,సీ సెంటర్లలో బాగా ఆడింది. ఆ సినిమాలోని ఓ పోస్టర్‌ను ఈ మూవీ డైరెక్టర్ మల్లిగారు చూశారు. తను రాసుకున్న కథకు నేను అయితే సెట్ అవుతానని అనుకున్నారు.. ఇది రెగ్యులర్‌హీరోలు చేసే కథ కాదని, నేను అయితే బాగుంటానని నన్ను అప్రోచ్ అయ్యారు. మధురపూడి గ్రామం అనే నేను.. సినిమాలో నేను సూరి పాత్రలో నటించాను. సినిమా లో సూరి, బాబ్జీ దుర్యోధనుడు, కర్ణుడు లాంటి వారు.. బాబ్జీ పొలిటికల్‌గా ఎదగటానికి సూరి చేసిన పనులేంటి.. ఫ్రెండ్ కోసం సూరి ఎంత దూరం వెళ్తాడు. ఈ మధ్యలో ప్రేమకథ ఎలా మొదలైంది. అనేవి చాలా ఆసక్తికరంగా ఉంటాయి.. ఈ సినిమా కోసం మెథడ్ యాక్టింగ్ చేయాల్సి వచ్చింది.. సూరి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయటం అనేది కూడ కష్టమైన పనే... అలాగే ఈమూవీ కోసం ఒంగోలు యాసను కూడ ట్రై చేశాం.. ఇది ఊరికి సంబంధించిన కథ, నా శరీరం ఎపుడూ పచ్చగా ఉండదు. అపుడపుడు మనుషుల రక్తంతో తడిసి ఎర్రగా అవుతుంది.. అని ఊరు తన కథ చెబుతుంటుంది.. ఒక ఊరి ఆత్మకథలా అన్పిస్తుంది. పూర్తిగా విలేజ్‌లో

## మెథడ్ యాక్టింగ్ చేయాల్సి వచ్చింది..



జరిగే కథ.. గ్రామంలో జరిగే అన్ని రకాల సంఘటనలు, అన్ని ఎమోషన్స్ చూపిం చాం.. మా డైరెక్టర్ మల్లిగారు ఇది వరకు చేసినసినిమాలకు మణిశర్మ సంగీతం అందించారు. ఆ ర్యాపోతేనే మా చిత్రానికి కూడ సంగీతం అందించారు. ఈసినిమాలో ఆర్‌ఆర్ అద్భుతంగా ఉంటుంది.. ఇప్పటికేవ విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది.. మంచులక్ష్మీగారి ఆదిపర్వం సినిమాలో ఒక పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నాను.. నెగెటివ్ రోల్ ఆఫర్లు బాగానే వస్తున్నాయి.. కానీ నా వ్యాపాలకు కూడ టైం కేటాయించాల్సి ఉంటుంది. అందుకే నేను వాటిని అంగీకరించటం లేదు. ప్రత్యేకించి సందేశం అంటూ ఏమీ ఉండదు.. పూర్తి కమర్షియల్ సినిమాగానే ఉంటుంది.. అయితే ప్రేమ అనేది శరీరానికి సంబంధించి కాదు. మనసుకు సంబంధించింది అనే లైన్ మాత్రం అంతర్లీనంగా ఉంటుంది.. ఒక రెండు సీన్లు హింసాత్మకంగా ఉన్నాయని ఏ సర్టిఫికెట్ వచ్చింది. ఈ సీన్లు ఉంటేనే ఇంటెన్సిటీగా ఉంటుందని, వాటిని తీసేయటానికి మా దర్శకుడు అంగీకరించలేదు.. అందుకే ఏ సర్టిఫికెట్ వచ్చింది.. ఈచిత్రంలో లొకేషన్స్ హైలెట్‌గా ఉంటాయి.. మేం ఒంగోలు నుంచి యానాం వరకు ఎన్నో ప్రదేశాలు వెతికాం. ఈసినిమాలో లొకేషన్లు అద్భుతంగా ఉంటాయి.. ఆ పాత ఇళ్లు చూస్తే వెనకటి రోజుల్ని గర్తుచేస్తాయి.. కథాపరంగా ఒంగోలు చూపిస్తాం... రాజమండ్రి, మచిలీ పట్నంలో షూటింగ్ చేశాం.. నా తదుపరి చిత్రాలుగా మణిశంకర్, రాఘవరెడ్డి రాబోతు న్నాయి.. లాయర్, ఫ్యాక్షనిస్ట్ ఇలా రకరకాల పాత్రలను పోషిస్తున్నాను.. అతి త్వరలో ఆ సినిమాల వివరాలు ప్రకటిస్తాను.

# 'ఆన్ ది రోడ్' ట్రైలర్ రిలీజ్





పూర్తిగా లడఖ్ ప్రాంతంలో తెరకెక్కిన మొదటి భారతీయ చిత్రం 'ఆన్ ది రోడ్'.. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదలక సిద్ధమవుతోంది.. ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈసందర ంగా ఆయన సినిమాలోని విజువల్ మూడ్‌ను, స్టైలిష్ లుక్‌ను మెచ్చుకోవటమే కాకుండా ఇలాంటి అవుట్ పుట్ తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఆన్ ది రోడ్ టీమ్‌ను ప్రశంసించారు. సినిమా విజయం సాధించాలని శుభాభినందనలు తెలిపారు.. ఈచిత్ర దర్శకుడు సూర్య లక్కోజు గతంలో రామ్ గోపాల్‌వర్మతో కలిసి పలు చిత్రాలకు పనిచేయటం విశేషం. ప్రముఖ నిర్మాత, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ఉపాధ్యక్షుడు ముత్యాల రామ్ దాస్ ఈసినిమా విడుదలకు సహకారం అందిస్తూ ఈ ప్రాజెక్టులో ఒక భాగం అయ్యారు. ఆయన ఈచిత్రం గురించి మాట్లాడుతూ, ట్రైలర్, ఈసినిమా చాలా ప్రత్యేకంగా ఉన్నాయని తెలిపారు. తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని అన్నారు.. ఎస్‌పీఎల్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సూర్య లక్కోజు నిర్మించారు.. రాజేష్ శర్మ ఈసినిమాకు సహనిర్మాత.. వెస్టర్న్ ఫిల్మ్ జానర్ అయిన రోడ్ ట్రిప్ చిత్రాలంటే తనకిష్టమని, అందుకే ఒక సింపుల్ కథను బడ్జెట్ పరిమితులు ఉన్నప్పటికీ లడఖ్‌లోని సుందరమైన ప్రదేశాల్లో చిత్రీకరించి ప్రేక్షకలకు అందివ్వాలనే ప్రయత్నం చేశామని అన్నారు. ఇదొక రోడ్ ట్రిప్ థ్రిల్లర్ అన్నారు. అయినప్పటికీ సేఫ్‌గా రోడ్ ట్రిప్ ప్లాన్ చేసుకునన ఒక జంటతో ఒక సాధారణ వ్యక్తి కలవటం అతను, వారితో ప్రయాణం మొదలుపెట్టిన తర్వాత చోటుచేసుకున్న కల్లోల సంఘటనలే ఈచిత్రం కథాంశమని తెలిపారు. ఈచిత్రంలో సంక్లిష్టమైన కథానాయకుడి పాత్ర పోషించటంలో ఎదుర్కొన్న ఛాలెంజ్‌ల గురించి రాఘవ్ మాట్లాడుతూ, పాత్రకు జీవం పోసేందుకు సూక్ష్మమైన అంశాలను దృష్టిలో పెట్టుకున్నానని తెలిపారు. అవుట్‌పుట్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హీరోయిన్ స్వాతి మెహ్రా తన తొలిసినిమా లడఖ్ లాంటి అందమైన ప్రాంతంలో తెరకెక్కటం సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.

# చరిత్ర సృష్టించనున్న 'టైగర్ 3'

ఇప్పటి వరకు క్రికెట్ వరల్డ్ కప్ హిస్టరీతో అసోసియేషన్ అయిన బిగ్గెస్ట్ మూవీ నిర్మాణ సంస్థగా యష్‌రాజ్ ఫిలిమ్స్ చరిత్ర సృష్టించనుంది.. వరల్డ్ కప్ బ్రాడ్ కాస్ట్ నెట్‌వర్క్ అయిన స్టార్ సోర్ట్స్‌తో వైఆర్‌ఎఫ్ సంస్థ చేతులు కలిపింది.. దీంతో కనీవినీ ఎరుగనిరీతిలో దీపావళికి రిలీజ్ కానున్న టైగర్ 3 చిత్రాన్ని ప్రమోట్ చేయనున్నారు. ఈ అసోసియేషన్ వల్ల ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ కప్ అంతా టైగర్ 3 మూవీ ప్రమోషన్స్ పరంగా మార్మోగించనుంది,, క్రికెట్ వరల్డ్‌కప్‌లో జరుగుతున్న మ్యాచ్‌లన్నింటిలో వైఆర్‌ఎఫ్ సంస్థ టైగర్ 3 చిత్రాన్ని ప్రమెట్ చేయనుందనిట్రేడ్ వర్గాలు



పేర్కొన్నాయి. మరీ ముఖ్యంగా ఇండియా, పాకిస్థాన్ దేశాల మధ్య జరగబోతున్న మ్యాచ్‌లో టైగర్ 3 సినిమా గురించి ప్రమోట్ చేస్తారు. దీనికోసం బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ క్రికెట్ వరల్డ్ కప్‌లో బ్రాండింగ్ ప్రోమోస్‌లో నటించటం విశేషం.. ఈ ప్రోమోస్‌ను ఈ వన్డే క్రికెట్ వరల్డ్ కప్ కీలక మ్యాచ్‌ల్లో ప్రదర్శిస్తారు. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ మార్కెటింగ్‌లో ఇదే భారీ అసోసియేషన్ మార్కెటింగ్ స్ట్రాటజీ అని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. 2019లో జరిగిన వరల్డ్‌కప్ మ్యాచ్‌లను 500 మిలియన్స్‌కు పైగా వీక్షించారు. మరీ ముఖ్యంగా 2019లో జరిగిన ఇండియా, పాక్ మ్యాచ్‌ను అయితే 200 మిలియన్స్‌కు పైగా చూశారు.. మరి 2023లో ఈ సంఖ్య మరింత భారీగా పెరగనుంది.. దీన్ని టైగర్3 టీమ్ క్యాష్ చేసుకోనుందని సన్నిహిత వర్గాలు అంటున్నాయి.. ఈచిత్రం దీపావళికి రిలీజ్ కానుంది. సల్మాన్‌ఖాన్, కత్రినాకైఫ్ నటించారు.

# నాని 'హాయ్ నాన్న' టీజర్ డేట్

నాచురల్‌స్టార్ నాని యూనిక్, హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.తో ప్రేక్షకులను అలరించబోతున్నారు.. ఈ పాన్‌ఇండియా చిత్రం గ్లింప్స్‌కు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి.. మేకర్స్ ఇపుడు ఈసినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. హాయ్ నాన్న టీజర్‌ను అక్టోబర్ 15న విడుదల చేయనున్నారు. టీజర్ పోస్టర్ లీడ పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ డ్రీమ్ కెమిస్ట్రీని చూపిస్తోంది..



ఈచిత్రానికి సంబంధించిన కోర్ పాయింట్ టీమ్ ఇంకా వెల్లడించకపోవటంతో సినీ ప్రేక్షకులు టీజర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్‌తో స్టోరీలైన్ గురించి కొంత స్పష్టత ఇస్తుందని భావిస్తున్నారు.. శౌర్యున దర్శకత్వం వహించిన ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా నాని కుమార్తెగా కన్పించనుంది.. వైర ఎంటర్‌టౌన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు. హేషమ్ అబ్దుల్ వహాద్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.



న్యూ ఫొటో షూట్
పాయల్ రాజ్‌పుత్

# ఎక్కువ గంటలు మేకప్ ఉండాలంటే..

పండుగలూ, వేడుకలప్పుడు హడావుడి ఎక్కువ. దీంతో శరీరానికి చెమట పట్టి మేకప్ కరిగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా జిడ్డుచర్మ తత్వం ఉన్న వారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి వారికి ఎక్కువ గంటలు మేకప్ చెక్కుచెదరద్దంటేతీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు చెబుతున్నారిలా...



రసాయనాల్లేని లిక్విడ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని ముందుగా శుభ్రపరచుకోవాలి. అప్పటికే శుభ్రం చేసుంటే గనుక, రోజ్‌వాటర్ క్లెన్సర్‌ను ముఖానికంతటికీ స్ప్రే చేసి దూది ఉండతో మృదువుగా తుడవాలి. ఇలా చేసినప్పుడు ముఖంపై ఎక్కడైనా మురికి ఉంటే దూరమవుతుంది. మేకప్‌కు ముందుగా ముఖచర్మం పరిశుభ్రంగా ఉండటం తప్పనిసరి. ఆ తర్వాత ఐస్‌క్యూబ్స్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది ఆరనిస్తే ముఖం తాజాగా కనిపిస్తుంది.

**ప్రైమర్ ..** జిడ్డు చర్మం ఉన్నవారికి ప్రైమర్‌గా కలబంద గుజ్జునుంచి ఫలితాన్నిస్తుంది. ఎక్కువసేపు మేకప్ చెరగకుండా ఉంచగలుగుతుంది. ముఖానికి మృదువుగా కలబంద గుజ్జుని ప్రైమర్‌గా రాసి అయిదునిమిషాలు ఆరనివ్వాలి. లేదంటే బేబి మాయిశ్చరైజర్ రాసుకున్నా మంచిదే. రెండు చుక్కలు అరచేతిలో వేసుకొని ముఖంపై రాసి మృదువుగా మర్దన చేసి రెండు నిమిషాఉల ఆరనిస్తే పూర్తిగా చర్మంలో ఇంకుతుంది.

**ఫౌండేషన్ :** జిడ్డు చర్మతత్వానికి సరిపోయేలా, అలాగే శరీరవర్ణానికీ తగ్గట్లుగా ఫౌండేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. లిక్విడ్ ఫౌండేషన్ రెండు మూడు చుక్కల్ని తీసుకుని వేళ్లతో ముఖమంతా రాసుకోవాలి. అది ఆరాక కాంపాక్ట్ పౌడర్‌ను లైట్‌గా అద్దాలి. హైలైటర్‌దతో చెక్కిళ్లు, ముక్కు, చివరి, గడ్డంపై తీర్చిదిద్దితే మెరిసిపోతుంది.

**కంటికి,...** కనురెప్పలను విశాలంగా కనిపించేలా చేయడానికి ముందుగా కాస్తంత ప్రైమర్‌ను రాసుకోవాలి. ఆపై బ్రష్‌తో ఐషాడో వేయాలి. మీరెందుకున్న దుస్తుల్ని బట్టి, చర్మ ఛాయకి నప్పేలా ఈ రంగుల్ని ఎంచుకోవాలి. ఆపైన కనుబొమలను పెన్సిల్‌తో లైనింగ్ చేసి బ్రష్ చేయాలి. కంటికి కాటుక దిద్దిన తర్వాత కనురెప్పలు ఒత్తుగా కనిపించడానికి మస్కారా వేయాలి. ఆప్తై ఎండు నిమిషాలు అరనిస్తే చాలు కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

**అధరాలను..** పెదవులకు లిప్‌స్టిక్ వేయడానికి ముందుగా లిప్‌బామ్ రాయాలి. రాత్రి సమయాల్లో ముదురు వర్ణాలను ఎంచుకుంటే మేలు. దుస్తులకు తగినట్లు ముఖాన్ని ఆకర్షిణీయంగా కనిపించేలా చేఆస్తాయి. పండగ కళ ముఖ్యంలో కనిపించాలంటే ఆరేడ గంటల నిద్ర, ఏడు గ్లాసుల నీరూ తాగితే చాలు. ❑

# వేల మంది మహిళా మేస్త్రీల్ని తయారుచేసి..

భవన నిర్మాణ రంగంలో మేస్త్రీలంటే పురుషులే కనిపిస్తారు. ఇందులో మహిళలు భాగమైనా..కొన్ని రకాల కూలీ పనులకే పరిమితమవుతారు. కానీ ఝార్ఖండ్ రాష్ట్రంలో సుమారు 50 వేలకు పైగా రాణీ మేస్త్రీలు/ మహిళా మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే ఓ నివేదికను విడుదల చేసింది. నిజానికి ఈ మహా యజ్ఞం ప్రారంభమైంది. మాత్రం అక్కడి ఉదయ్‌పురకు చెందిన సునీతా దేవి చేతుల మీదుగానే! తమ గ్రామాలను 'నిర్మల్' గ్రామాలుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆమె.. తోటి మహిళల్లో చైతన్యం కలిగిస్తూ ఇంటింటికీ టాయిలెట్లు కట్టడం ప్రారంభించింది. ఈ ఐదారేళ్లలో తన లక్ష్యం నెరవేరడమే కాదు. వేలాది మంది రాణీ మేస్త్రీల్ని తయారుచేసి 'నారీ శక్తి' పురస్కారం కూడా అందుకుంది. చేయీ చేయీ కలిపితే మనకు అసాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని నిరూపిస్తోన్న ఈ రాణీ మేస్త్రీ గూర్చి తెలుసుకుందాం.

'స్వచ్ఛ భారత్ అభియాన్'లో భాగంగా ప్రభుత్వం దేశంలోని ప్రతి గ్రామాన్నీ బహిరంగ మల విసర్జన లేని 'నిర్మల్ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకుంది. అయితే చాలా ప్రాంతాల్లో వంద శాతం ఈ పథకం అమలైందని నివేదికలు వెల్లడిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయంటున్నారు స్థానికులు. ఈ క్రమంలో ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో తానూ భాగస్వామురాలు కావాలనుకుంది సునీత.

**పురుషుల ముందుకు రాకపోవడంతో....** అయితే అప్పటిదాకా బహిరంగ మలవిసర్జనకు అలవాటుపడిన వారు. ఒక్కసారిగా టాయిలెట్లను వినియోగించుకోవడమంటే అసౌకర్యంగా ఫీలవుతారు. కాబట్టి ముందుగా వారి మనసులోని ఈ ప్రతికూల భావనను తొలగించాలనుకుంది సునీత. ఈ క్రమంలోనే బహిర్భూమికి వెళ్లడం వల్ల తలెత్తే సమస్యలు, లాయిలెట్లను వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం పరిశుభ్రత. తదితర విషయాలపై తమ గ్రామ ప్రజల్లో అవగాహన పెంచిందామె. ఈ ప్రయత్నమే టాయిలెట్ల నిర్మాణంలో స్థానిక మహిళలు ముందుకొచ్చేందుకు దోహదం చేసిందంటోందీ రాణీ మేస్త్రీ.

స్వచ్ఛ భారత్ అభియాన్ పథకంలో భాగంగా మా గ్రామంలో టాయిలెట్ల నిర్మాణం కోసం పురుష మేస్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఓ బృందం ఇక్కడికి వచ్చింది. అయితే అందుకు ఒక్కరూ ముందుకు రాలేదు. ఎందుకంటే ఇది చాలా చిన్న పని అని.. పైగా సంపాదన కూడా తక్కువగా ఉంటుం దన్న ఉద్దేశంతో రాజు మేస్త్రీలు ఆసక్తి చూపలేదు. దాంతో మా గ్రామ పంచాయితీ వలంటీర్ల కోసం వెతకడం ప్రారభించింది. దాంతో నేను శిక్షణ తీసుకుంటానని ముందుకొచ్చాను. 2016–17లో శిక్షణ పూర్తయ్యాక టాయిలెట్ల నిర్మాణం ప్రారంభించా.. వీటి వినియోగం, పరిశుభ్రత, ఆరోగ్యం.. వంటి విషయాల్లోనూ మహిళలకు అవగాహన కల్పించడంతో.. మేమూ ఈ పని నేర్చుకుంటామంటూ చాలామంది ముందుకొచ్చారు. అంటోంది సునీత.



**ఆ భావనను దూరం చేసి...** ఇంటింటికీ వెళ్లి మహిళల్లో చైతన్యం కలిగించి.. వారికి టాయిలెట్ల నిర్మాణంలోని మెలకువల్ని నేర్పించింది. సునీత అలా వీరంతా ఓ స్వయం సహాయక బృందంగా ఏర్పడ్డారు. తొలి దశలో సుమారు 300 మంది మహిళల్ని రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్దిన ఆమె. వారి సహాయంతో 1500లకు పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసింది. అలా ఆమె సేవల్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2018లో 'నారీ శక్తి పురస్కారం'తో సత్కరించింది. మేస్త్రీ పని పురుషులలే చేయాలన్న భావన చాలామందిలో ఉంది. అందుకే నేను టాయిలెట్ల నిర్మాణం మొదలుపెట్టిన సమయంలో మా గ్రామంలోని కుటుంబా లన్నీ మహిళల్ని ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే



ప్రయోజాలను అవగాహన కల్పించా. దాంతో చాలామంది మహిళలు ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించా. దాంతో చాలా మంది మహిళలు ఈ పనిలో చేరడం ప్రారంభించారు. ఇప్పుడు మా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఓ టాయిలెట్ ఉంది. ఇలా మా ఊరు వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్న 'నిర్మల్ గ్రామం'గా మారిందంటోన్న సునీత. ఆపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ మహిళల్ని ఒప్పించి.. వారినీ రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్ది.. అక్కడా టాయిలెట్ల నిర్మాణం ప్రారంభించేలా చేసింది. అంతేకాదు.. వారాంతాల్లో తమ స్వయం సహాయక బృందాన్ని ఏకం చేసి.. బాల్య వివాహాలు, మహిళా రక్షణ.. తదితర అంశాలపై చర్చించి.. వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తోంది.

**ప్రధాని ప్రశంసలు ........** ఇలా సునీత స్ఫూర్తితో, స్వచ్ఛ భారత్ మిషన్ చొరవతో వేలాది మంది మహిళలు రాణీ మేస్త్రీలుగా మారారు. తమ తమ గ్రామాల్లో టాయిలెట్ల నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఝార్ఖండ్ వ్యాప్తంగా సుమారు 50 వేల మందికి పైగా రాణీ మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే గుర్తించింది. ప్రస్తుతం ఈ సంస్థ నుంచి 'స్వచ్ఛ భారత్ అభియాన్'కు సాంకేతిక సహకారం అందుతోంది. ఇక వీరిలో కొంతమంది పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించింది వరల్డ్‌బ్యాంక్ నివేదిక వారిలో హజారీబాగ్ గ్రామంలో వెయ్యికి పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసిన ఊర్మిళా దేవి. గతేడాది కాలంలో 900లకు పైగా టాయిలెట్లను నిర్మించిన పూనమ్ దేవి, పురుషులకు ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తోన్న ముస్లిం రానీ మేస్త్రీ నిషత్ జహాన్. తదితర మహిళల సేవల్ని గుర్తు చేసుకుంది. ప్రస్తుతం ఝార్ఖండ్ లోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఉన్న ఈ రాణీ మేస్త్రీలు. తమ రాష్ట్రాన్ని వంద శాతం బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుంటోన్న ఈ మహిళా మేస్త్రీలందరినీ ప్రధాని మోదీ కూడా ఓ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా ప్రశంసించారు. ❑

# నిమ్మను ఎలా వాడాలంటే..

ఒక్కోసారి చిన్న చిన్న చిట్కాలే.. పెద్ద చిక్కుల్ని సైతం దూరం చేస్తాయి. అలాంటి బోలెడు ప్రయోజనాలు నిమ్మకాయలో ఉన్నాయి. దాన్ని ఎలా వాడాలో తెలుసుకుందామా!



- దోమలు అరికట్టేందుకు వాడే రిపల్లెంట్ల వాసన కొందరికి పడదు. అలాంటి వారు నిమ్మరసం తొక్కల్ని మరిగించి, అందులో కాసత్ర లవంగం నూనె కూడా చేర్చి గది మూలల్లో స్ప్రే చేస్తే సరి.
- మంటింట్లో ఘాటైన వాసనలు వస్తున్నప్పుడు.. మగ్గు నీళ్లలో ఒక నిమ్మకాయను పిండి, నాలుగు చుక్కల వెనిల్లా ఎసెన్స్ కలిపి మరిగించాలి. ఆ నీళ్లని గదిలో ఓ మూలన ఉంచితే మంచి సువాసన వస్తుంది.
- దుస్తులు సరిగా ఆరనప్పుడు ఓ రకమైన వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు దుస్తులు జాడించే నీళ్లల్లో కాస్త నిమ్మరసం పిండి ఆరేస్తే సరి. బ్యాక్టీరియా చేరదు మంచి వాసనా వస్తుంటాయి. ❑

# లోపాల్ని అధిగమిస్తేనే..



కెరియర్‌లో రాణించాలని ప్రతి అమ్మాయి కలలు కంటుంది. కానీ.. నిజంగా ఏదైనా సవాల్‌ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందేమో అన్న భయంతో చాలామంది వెనకడుగు వేస్తుంటారు. దాంతో ఎదుగుదలకు అక్కడే అడ్డు పడుతుంది. ఈ ఇబ్బందిని దాటాలంటే..

- ఎవరో ఏదో అంటారని, విమర్శిస్తారని ఏ పనీ చేయొద్దు. మీరు నమ్మితే.. అది ఎంత కష్టమైనా, ఎన్ని విమర్శలొచ్చినా ముందడుగు వేయండి. విజయం సాధిస్తే.. మిమ్మల్ని వెక్కిరించిన నోటితోనే శభాష్ అంటారు. అలా కాకుండా భయపడితే మిమ్మల్ని మీరు కోల్పోతారు. భయం ఈ విషయంలోనే కాకుండా ప్రతి అడుగులోనూ కనిపించి మిమ్మల్ని వెనక్కి లాగుతుంది.
- విమర్శలకి భయపడొద్దుకానీ.. వాటిని గమనించండి. కొన్ని పొరపాట్లని మీరు గుర్తించలేకపోయి ఉండొచ్చు కదా! వీలైతే.. వాటికి పరిష్కారాలు వెతకండి. కొన్నిసార్లు వాటికి మీరు చూపించిన పరిష్కారాలే విజయానికి దగ్గర చేయొచ్చు.
- జయాపజయాల్ని మీ వ్యక్తిత్వం నుంచి వేరుగా చూడండి. మీరు ప్రయాణించే మార్గంలో పాతాళంలోకి పడిపోయినా సరే దాని ప్రభావం మీ వ్యక్తిత్వంపై పడకుండా చూసుకోండి. అప్పుడే పడిన చోట నుంచే మరింత వేగంగాపైకి వచ్చి నిలబడగలరు. కెరియర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోగలరు ❑

# కళ్లకు అందమైన అలంకరణ

అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..



- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగారాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసి పోతాయి. అలంకరణ చేయడం సులువవు తుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారారాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

# బఠాణీ చాట్



**కావాల్సినవి :** పచ్చి బఠాణీ–కప్పు, నల్లుప్పు, మిరియాల పొడి–పావు చెంచా చొప్పున, చక్కెర–అర చెంచా, జీలకర్ర ధనియాల పొడి–చెంచా చొప్పున, అల్లం తరుగు, నిమ్మరసం–రెండు చెంచాల చొప్పున, పచ్చి మిరప కాయలు–రెండు (తరగాలి), ఉప్పు, సరిపడా, నూనె–పెద్ద చెంచా.

**తయారీ:** పచ్చి బఠాణీలను నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెటి టనూనె వేసుకోవాలి. అది వేడయ్యాక జీలకర్ర, ధనియాలు వేసి వేయించాలి. చల్లారిన తర్వాత పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, మిరియాల పొడులు, చక్కెర, నల్లుప్పు, అల్లం తరుగు వేసి కలపాలి. అల్లం, పచ్చిమిర్చి తరుగు, నిమ్మరసం వేసి

# వ్యాయామంతో మరపు దూరం

పురుషులతో పోలిస్తే మహిళల జీవిత కాలం ఎక్కువ. మతిమరుపు కేసులు మాత్రం రెట్టింపు. ఓ వయసుకి వచ్చాక మనలో ఈస్ట్రోజన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గి మెదడు కణాలు త్వరగా చనిపోవడమే ఇందుకు కారణం. మతిమరుపు సమస్యని నివారించలేం. కానీ దీన్ని ఆలస్యం చేయొచ్చు. తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.



వయసుతో పాటు శరీరంలో శక్తి క్షీణిస్తుంది.

- రోజూ కనీసం 30 నిమిషాలు బ్రిస్క్ వాక్ చేయాలి. వయసు పెరిగే కొద్దీ ఈ సమయాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే
- నిద్ర చాలా ముఖ్యం కనీసం ఆరు గంటలు నిద్రపోవాలి. అలాగే తొమ్మిది గంటలకు మించి నిద్రపోకూడదు. ఎక్కువ నిద్రవల్ల శరీరానికి మెదడుకూ తగినంత వ్యాయామం దొరకదు.
- ఒత్తిడిని దరిచేరనివ్వొద్దు. దీర్ఘకాలంల దానితో బాదపడ్డా శరీరం వాపు నియంత్రించలేదు. దానివల్ల కూడా గుండె జబ్బులు, మధుమేహం, మతిమరుపు వస్తాయి.
- శరీరంలో హానికర కొవ్వులు ఎక్కువైనా పక్షవాతం, గుండె జబ్బులు, రక్తనాళాల సమస్యలు వస్తాయి. ఇవన్నీ మతిమరుపుని దగ్గర చేస్తాయి. వీటిని జీవశైలి మార్పుతోనే నియంత్రణలో పెట్టుకోవడం మేలు.
- బిపిని అదుపులో పెట్టాలి. బరువు పెరగకుండా చూసుకోవడం ఉప్పు తగించడం, వ్యాయామాలతో ఇది సాధ్యం.
- మతి మరుపుని దూరంగా పెట్టడానికి ఉన్న మార్గాల్లో సామాజిక జీవనమూ ముఖ్యమే. కొత్త నైపుణ్యాల్ని నేర్చు కోవడం వాటిని ఉపయోగించడం, బృందంతో కలిసి పనిచేయడం ఇవీ మేలు చేస్తాయి. ❑

# ప్రహ్లాదుని భక్తి

శాపవశాత్తు రాక్షసులై జన్మించిన రావణ కుంభకర్ణులు శిశుపాల దంతవక్తులు హిరణ్యక్ష హిరణ్యకశిపులు, హరిపై వైరంతో తమ హింసాకాండలతో, సాధువులను, ప్రజలను అనేక విధాలుగా పీడి స్తూ బాధించారు. వీరిలో ఒకరైన హిరణ్యకశిపుడి, కుమారుడే ప్రహ్లాదుడు. హిరణ్యకశిపు డు శివుడి ఘోర తపస్సుతో తాను ఎక్కడైనా, ఎవరిచేతనైనా. ఏ సమయంలోనైనా మరణం పొలుకాకూడదనే, వరం పొందాడు. ఆ వరంతో విర్రవీగిన హిరణ్యకశిపుడు, భూలోకంలో, దేవ లోకంలో, వారువీరని లేకుండా దుష్టబుద్ధితో, అకారణంగా అనేక మందిపై దాడులు చేసాడు. విష్ణు భక్తులు ఆయన పేరెత్తక, తననే దైవంగా కొలవాలని శాసించాడు. అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారి అంతుచూసాడు. అటువంటి దానవుడి కొడుకై లీలావతి తల్లిగా, పుట్టిన ప్రహ్లాదుడు; ఆమె గర్భం లో ఉన్నప్పుడే, నారదుని నోట భగవంతుడైన హరి మహిమలను గ్రహించి ఆయనను అనుక్షణం జపించే పరమభక్తుడై, ఆయననే స్మరిస్తూ తండ్రికి శత్రువుగా మారాడు. కుమారుడిని హరిని మరపించాలని, హిరణ్య కశిపుడు చేయని ప్రయత్నాలు లేవు. మూర్ఖులకు మంచి మాటలు రుచించవు. బాలుడైన ప్రహ్లాదుడిని, గురుకులానికి పంపించి, తన భజనను చేసేలా, భగవంతుడిని తలవకూడదనే శిక్షణ ఇవ్వ వలసిందిగా వారిని నియమించాడు. రాక్షసగురువులు తమ దగ్గరున్న రాక్షసశిష్యులతోబాటు, ప్రహ్లాదుడికి ఓం నామశివాయః మంత్రంగా కాక, ఓం హిరణ్యకశిపాయనమః అనేలా రకరకాలుగా ప్రయత్నంచేసి, విఫలం అయి హిరణ్యకశిపుని ఆగ్రహానికి గురిఅయి ఆ పని విరమించారు. ఇక హిరణ్యకశిపుడు అకృ త్యాలకు పాల్పడి, కొడుకునైనా చూడక, పసివాడిపై పగబూని బాలుడైన ప్రహ్లాద వధకు పాల్పడి, తన భటులతో నిర్దాక్షిణ్యంగా, ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కించి, పాములతో కరపించి, సముద్రంలో పడవేసి, తలను నరికించ చేసిన ఏ ప్రయత్నమూ హరిభక్తుడైన ప్రహ్లాదుడిని ఏమి చేయలేక పోయాయి. తనను అనుక్షణమూ తలపులతో నిలుపుకునే, ప్రహ్లాదుడిని నారదుడి సలహాతో ఆఖరి ప్రయత్నంగా విష్ణువుని వధించే విధానాన్ని తెలుసుకోవాలని, ఆయన ఉనికిని తెలియ జేయమని కుమారుని కోరగా, అందుకు కొడుకు సమాధానంగా అన్ని చోట్లా ఉంటాడని చెప్పగా, అక్కడే ఉన్న స్తంభంలో చూపించమని, సవాలు చేసిన హిరణ్యకశిపుడిని, ఉగ్రనరసింహావతారంలో గడపపై ఆయన గుండె చీల్చి అంతంచేసిన హరిలీలలో ప్రహ్లాదుడి భక్తే ప్రధానంగా కనిపిస్తుంది. జ్ఞానం, భక్తి ముక్తిమార్గాలను, అనుసరించి తరించడానికి వయసుతో పనిలేదని, పుణ్యమూర్తియైన ప్రహ్లాదచరిత్ర చెబుతుంది. ❑

ఆధ్యాత్మికం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.